జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం | 14 | ఆగస్టు | 2025 | పేజీలు: 15

## వికలాంగులను మోసం చేసిన రేవంత్ సర్కార్
మంద కృష్ణ మాదిగ
2





# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారీ వర్షం

### రోడ్లపై భారీగా చేరిన వరద నీరు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు



- నిండుకుండలా హిమాయత్ సాగర్ జలాశయం
- మూడు గేట్లు ఎత్తి దిగువకు నీళ్లు విడుదల చేసిన జలమండలి అధికారులు
- ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ పై నుండి పారుతున్న వరద నీరు
- ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ మూసివేసి, రాకపోకలు నిలిపివేసిన పోలీసులు
- అత్యవసరమైతే తప్ప ఇంటినుండి బయటకి రావద్దంటున్నా అధికారులు



**రాజేంద్రనగర్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** భారీ వర్షాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గం అంత ఏ రోడ్డుపైన చూసినా వరద నీరే కనిపించింది. రెండు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం రాజేంద్రనగర్, గండిపేట, నార్సింగి, కోకాపేట్, మణికొండ, పుప్పాలగూడ, అల్కాపురి కాలనీ, పంచవటి కాలనీ, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్, కిస్మత్పూర్,మైలార్దేవుపల్లి, అత్తాపూర్, శంషాబాద్, శంషాబాద్ విమానాశ్రయం తో పాటు మండలంలోని గ్రామాలలో భారీ వర్షాలు కురిశాయి. ఈ భారీ వర్షాలకు ప్రజలంతా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వర్షం తాటికి వరద నీరు అంతా రోడ్లపై చేరి వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ..మిగతా 2లో

## చెరువుల తలపిస్తున్న శ్రీశైలం జాతీయ రహదారి

### భారీ వర్షాలకు జాతీయ రహదారి మునిగిపోవడంతో భారీగా ట్రాఫిక్

### ట్రాఫిక్‌ను వెంటనే క్లియర్ చేసిన మహేశ్వరం ట్రాఫిక్ పోలీసులు



**మహేశ్వరం, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ భారీ వర్షాలకు శ్రీశైలం జాతీయ రహదారి పూర్తిగా మునిగిపోయింది. శ్రీశైలం జాతీయ రహదారి చెరువుల తలపించింది. భారీ వర్షాలకు జాతీయ రహదారుపై భారీగా నీరు చేరడంతో వాహనాలకు తీవ్ర అంతరాయం కలిగింది. తీవ్ర ట్రాఫిక్ సమస్యలతో వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. వెంటనే మహేశ్వరం ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను ..మిగతా 2లో

## చెరువుల పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జోరుగా కురుస్తున్న వర్షాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి):** మహేశ్వరం నియోజకవర్గంలో జల్పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో వర్షాల ప్రభావం సమస్యల పరిష్కారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సభలో ఆమె మాట్లాడుతూ అధికారులు వార్డు వారీగా వర్షం ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను సమీక్షించారని తెలిపారు. ముఖ్యంగా ..మిగతా 2లో

## వికలాంగులను మోసం చేసిన రేవంత్ సర్కార్

**మంద కృష్ణ మాదిగ**



ఘట్ కేసర్, ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి ): ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమాయకులయిన వికలాంగులను మోసం చేస్తున్నాడని, ఇలా ఎన్నాళ్ళు మోసం చేస్తాడని ఎం ఆర్ పి ఎస్ నాయకులు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆరోపించారు, బుధవారం రాత్రి ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గ సమావేశం ఘట్ కేసర్ లో జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంద రేవంత్ రెడ్డి సర్కార్ పై మండిపడ్డారు, వికలాంగులను మోసం చేసిన రేవంత్ రెడ్డి కాలం దగ్గర లోనే ఉందన్నారు, నెలకు రెండు వేలు రావాల్సిన వికలాంగుల కు 20నెలలు అనగా 40 నెలలు మోస పోయారని, మొత్తానికి కోట్ల లో నష్ట పోయారని, వికలాంగుల సమస్య పై ఈ నెల 23న హైదరాబాద్ లో జరిగే మహా గర్జన కు పెద్ద ఎత్తు న హాజరు కావాలన్నారు, రాష్ట్రం లో ఉన్న నిరుపేద లకు ఇలాంటి సమస్య లు రావద్దని, పాలకుల పాలన ఎంత నిర్లక్ష్యం గా ఉందో ప్రజలకే అర్థమవుతుందన్నారు, కే సి ఆర్ పెద్ద గడిలో నే పుట్టి, గడిలోనే ఉంటున్నా పేద వర్గాల ప్రజలకు అన్యాయం చేశాడని, తాను మాత్రం పూరి గుడిసెలో ఉంటూ చదివానని, చివరికి ఆటో నడిపి కుటుంబాన్ని పోషించాను అన్నారు, దివంగత ముఖ్య మంత్రి రాజ శేఖర్ రెడ్డి తో పోరాడి ఆరోగ్య శ్రీ కార్డు ను ఇప్పించిన విషయం వివరించి చెప్పారు, 11రకాల పింఛన్ ల కోసం 2007 లో అమర నిరాహార దీక్ష చేశామన్నారు,కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఉపేందర్ యాదగిరి, నగేష్ తదితరులు మాట్లాడారు

## చెరువుల తలపిస్తున్న శ్రీశైలం జాతీయ రహదారి







**మొదటి పేజీ తరువాయి...**

క్లియర్ చేశారు. తొక్కుగూడలో ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. శ్రీశైలం జాతీయ రహదారి కావడంతో మామూలుగానే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందులో ఈ వర్షాలకు ట్రాఫిక్ అంతరాయంతో పాటు జాతీయ రహదారిపై రోడ్లు భారీగా నిలిచిపోయాయి



## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో

# భారీ వర్షం

**మొదటి పేజీ తరువాయి...**

ఇబ్బందులకు గురైంది. హిమ సాగర్ జలాశయం నిన్నుకుండల మారడంతో జలమండలి అధికారులు జలాశయం మూడు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు విడుదల చేసిన నీరు హిమాయత్ నగర్ కింద ఉన్న ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై నుంచి వరద నీరు పారడంతో పోలీసులు సర్వీస్ రోడ్లు మూసివేసి రాకపోకలను నిలిపివేశారు.

అత్తాపూర్,రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి డివిజన్లో పడిన వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి ఇన్నర్ రింగ్రోడ్ పై వరద నీరు చేరడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శంషాబాద్ విమానాశ్రయంలోని ప్రధాన రహదారిపై వర్షపు నీరు చేరడంతో హైదరాబాద్ నుండి విమానాశ్రయం వెళ్లాల్సిన ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వాహనదారులు కాసేపు వాహనాలు



నిలుపుకొని అనంతరం ప్రయాణాలు కొనసాగించారు. ఈ భారీ వర్షాలతో ఏ ప్రాంతం చూసిన నీటితో నిండిపోయింది శంషాబాద్ బస్టాండ్ లో ఒక సైతం వర్ధని చేరడంతో ప్రయాణికులంతా బస్సులలో ఎక్కేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాగల మరో రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని


## చెరువుల పరిసర ప్రాంతాల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఉస్మాన్ నగర్, నబీల్ కాలనీ, శ్రీరామ్ కాలనీ వంటి చెరువుల పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.

మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, విపత్కర పరిస్థితుల్లో ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని ఆమె ఆదేశించారు. సానిటేషన్ సిబ్బంది, వార్డు అధికారులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం అత్యవసర పరిస్థితుల్లో అమలు చేసే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ బి. వెంకట్రావు, డీఈ, మాజీ చైర్మన్



అహ్మద్ సాది, మాజీ వైస్ చైర్మన్ యూసఫ్ పటేల్, అలాగే ఎంఐఎం, టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు విధించిన వికారాబాద్ జిల్లా న్యాయస్థానం

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు13(ప్రజా జ్యోతి):** 2012 సంవత్సరంలో వికారాబాద్‌లో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి జీవిత ఖైదు విధిస్తూ బుధవారం తీర్పు వెల్లడించారని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎస్పీ కె నారాయణరెడ్డి తెలిపారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. 2012 సంవత్సరంలో వికారాబాద్ పట్టణంలోని బీటీఎస్ కాలనీకి చెందిన మిర్యాల భాగ్యలక్ష్మిని ఆమె భర్త మిర్యాల రాజు అతని పెదనాన్న కుమారుడు మల్లేశం తో కలిసి దారుణంగా హత్య చేశారు. మిర్యాల రాజు జులాయిగా తిరుగుతూ, మద్యానికి బానిసయ్యాడు. తన సొంత ఇంటిని అమ్మాలని ప్రయత్నించగా, భార్య భాగ్యలక్ష్మి పిల్లల భవిష్యత్తు కోసం ఇంటిని అమ్మవద్దని అభ్యర్థించింది. దీంతో ఆగ్రహానికి గురైన రాజు, మల్లేశంతో కలిసి 29.05.2012న భాగ్యలక్ష్మి మెడకు కేబుల్ వైర్ చుట్టి హత్య చేశారు. ఈ ఘటనపై మృతురాలి తల్లి కుర్వ కిష్టమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ లచ్చి రామ్ క్రైమ్ నంబర్ 143/2012, సెక్షన్ 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల ఆధారంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విని, నిందితులు మిర్యాల రాజు, మల్లేశంలను దోషులుగా నిర్ధారించారు. నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి జీవిత ఖైదుతో పాటు రూ. 5,000 జరిమానా విధిస్తూ బుధవారం తుది తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అభినందించారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుధాకర్ రెడ్డి, మొదటి దర్యాప్తు అధికారి లచ్చిరామ్, అప్పటి ఎస్ఐ శ్రీనివాస్, ప్రస్తుత వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ప్రస్తుత వికారాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ భీమ్ కుమార్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎల్. నరేందర్ తో పాటు లైజన్ ఆఫీసర్ బి. వీరన్న (ఎస్ఐ)లను ఆయన పేరు పేరునా ప్రశంసించారు. నేరస్థులకు శిక్ష పడినప్పుడు మాత్రమే న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు

# ఐలాబాద్ తండా ఎంపిపిఎస్ పాఠశాలకు టీవీ విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల బహుకరణ



**దోమ ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని ఐలాబాద్ తండా వాసి అయిన నేనవత్ హన్యా నాయక్ అల్లుడు వర్త సురేష్,మమత లు వ్యక్తి శ్రేయస్సు కంటే సమాజ శ్రేయస్సే మిన్న అని భావించి ఐలాబాద్ తండా ఎంపిపిఎస్ పాఠశాల కు టీవీ,విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్,ప్లే కిట్స్, నోట్ బుక్స్,ప్లేట్స్,వాటర్ బాటిల్స్ బహుకరించడం జరిగింది .అదేవిధంగా తండా వాసి అయినటువంటి అంగోత్ రాజు,పద్మ లు విశాల హృదయం తో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాదాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం అమర్నాథ్ మాట్లాడుతూ.. దేశభవిశ్యత్ తరగతి గదిలో రూపు దిద్దబడుతుంది కావున విద్యార్థులందరూ క్రమం తప్పక పాఠశాలకు హాజరై చక్కగా విద్యను గడించాలని కోరారు.అదేవిధంగా ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ. .విద్యార్థులకు, పాఠశాలకు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు ప్రోత్సాహం ఉంటాయని,రేపటి పౌరుల భవితవ్యం గురించి పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దోమ ఎంఈఓ వెంకట్,దాదాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం అమర్నాథ్,సిఆర్పీ రఘు సింగ్,దాతలు వర్త సురేష్,అమ్గోత్ రాజు,గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


**చౌడాపూర్ మండలం (ప్రజా జ్యోతి) ఆగస్టు 13 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని చౌడాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేశారు.అత్యవసరం ఉంటే తప్ప వర్షాల సమయంలో బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని ,ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.అన్ని గ్రామాలలోని చెరువులు,కుంటలు అలుగులు పారుతున్నాయి.కావున అలుగుల దగ్గరికి చేపల వేటకు పిల్లల్ని వెళ్లనీయవద్దని కోరారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు,మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.విద్యుత్




స్తంభాలు,చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని,కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.పాత మట్టి గోడల ఇండ్లలో ఎవరైనా ఉన్నట్లయితే వేరొక చోట నివాసం ఉండాలని సూచించారు.అంతేకాదు ప్రధానంగా మెరుపులు పడుతున్న సమయంలో ఇనుప తీగలకు దూరంగా ఉండాలనీ,బట్టలు తీయడానికి పైఅంతస్తుకు వెళ్లే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని,ఇనుముకు సంబంధించిన వస్తువులను తాకకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎందుకంటే విద్యుత్ ప్రవహించే అవకాశం ఉండి తద్వారా ప్రాణాలు కోల్పోతారని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని మండల తహసిల్దార్ కార్యాలయం వారు కోరారు.

# సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు

**మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**పరిగి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్ ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. తమ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ వ్యతిరేకించడం, ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్ లను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఉద్యకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ పిటిషన్ దాఖలు చేయడంతో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిందని అన్నారు. గతంలో కూడా దాసోజు శ్రవణ్ ఒక ఉద్యమ నేతగా సహచర ఉద్యమకారుడికి అన్యాయం చేయొద్దంటూ కోదండరామ్ కి సైతం లేఖ రాశారని, న్యాయం కోసం గవర్నర్ నిర్ణయంపై కోర్టుకు వెళ్లిన ఆయనకు అనుకూలంగా తీర్పు రావడం సంతోషాన్నిచ్చిందని, చివరకు న్యాయమే గెలిచిందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని, సుప్రీం తీర్పుతోనైనా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి జ్ఞానోదయం జరగాలని బుద్ది రావాలని తెలియజేసారు.

# విద్యార్థులకు షూపంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వెంకటేష్ మహారాజ్

**బషీరాబాద్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రములోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెస్ వెంకటేష్ మహారాజ్ షూ (బూట్లు) పంపిణీ చేయడం జరిగింది, ఈ సంద ర్భంలో పాఠశాల ఉపాధ్యాయులు శేషగిరి, సాజిద బేగం, ఎస్ వెంకటేష్ మహారాజ్ కు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భ ంలో ఎస్ వెంకటేష్ మహారాజ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన విద్య బోధించడం జరుగుతుంది, ఇక్కడ చదువుకునేవారు చాలా నిరుపేద కుటుంబాలు



ఉంటాయి వారికి మధ్యాహ్న భోజనం, దుస్తులు, పాఠ్యపుస్తకాలు, ప్రభుత్వం అన్ని విధాలుగా ఉచితంగానే ఇవ్వడం జరుగుతుంది,15 ఆగస్టు సందర్భంగా నిరుపేదవిద్యార్థులకు షూ పంపిణీ చేయడం జరిగింది మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ప్రయోజకులు కావాలని విద్యార్థులకు సూచించారు.షూ అందుకున్న



విద్యార్థులు చాలా సంతోషంగా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మునీర్ మాజీ వార్డ్ మెంబర్ సిద్దార్థ, రాజన్న, మాజీ ఎంపిటిసి నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్ ,వడ్డే సాబన్న, రాము నాయక్, ఖాలీద్ ,టీచర్స్ బృందం విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.

## జీవన్గి గ్రామాన్ని సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ సుదర్శనం



బషీరాబాద్ ఆగస్టు13 ప్రజాజ్యోతి సోమవారం రోజు భారీ వర్షం కురవడంతో జీవన్గి ఎస్సీ కాలనీలో వరద నీరు ఇండ్లలో చేరడంతో కాలనీవాసులు నిత్యవస సరుకులు నానిపోవడంతో చాలా ఇబ్బంది పడ్డారు ఇట్టి విషయాన్ని తెలుసుకుని బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి బుధవారం రోజు బషీరాబాద్ మండల్ స్పెషల్ ఆఫీసర్ సుదర్శనం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ భారీ వర్షం కురిస్తే వరద నీరు పోవడానికి సైడ్ డ్రెన్స్ నిర్మించుకోవడానికి, గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి విషయాలపై ప్రపోదల్ చేసి పంపించండి ,పైఅధికారులకు నివేదిక పంపిస్తా నిధులు మంజూరు అయ్యేటట్లు చూస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి తహశీల్దార్ షాహిద బేగం,ఎంపీఓ విజయ్ కుమార్, సూపరిండెంట్ విజయ్ కుమారి, సీనియర్ అసిస్టెంట్ షేరా న్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, ఎనర్జీ ఎస్ ఈసి ఇంచార్జి నరసింహారెడ్డి, గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రకాష్, ఆర్ఎంపీ డాక్టర్ శేఖర్, నరేష్, కాశప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ ఒలంపాడ్ పరీక్షలో సత్తా చాటిన నవీన ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు



కొడంగల్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి న్యూస్ : ఇండియన్ టాలెంట్ ఓలంపాడ్ పరీక్షలో సత్తా చాటిన నవీన ఆదర్శ హైస్కూల్విద్యార్థులు. ఇండియన్ టాలెంట్ ఒలంపిడ్ పరీక్షలో స్టేట్ టాపర్గా నిలిచిన యశ్వంత్ మూడో తరగతి మరియు ఎస్ వరుణ్ ,ఎక్సెంట్ అవార్డు , క్లాస్ టాపర్స్ అవార్డ్స్ ,రిషి ,లక్కీ, శ్రీ చరణ్ , సాహితి, విశాల, బిలాల్ , ముఖ్య అతిథి నేషనల్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఎం. కృష్ణంరాజు చేతుల మీదుగా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు ప్రశంస పత్రాలు అందజేశారు. అనం తరం ముఖ్య అతిది :గా విచ్చేసిన జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి కృష్ణం రాజు మరియు విద్యార్థులకు ఘనంగా సన్మాని ంచిన నవీన ఆదర్శ హైస్కూల్ యాజమాన్యం ఫౌండర్ డి .లక్ష్మివెంకటయ్య. స్కూల్ ప్రిన్సిపల్ డి. వి. నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయుల బృందం . వేదవతి, శకుంతల, నాగేంద్రమ్మ, సునీత మీరజ్ ,ప్రభాకర్, ఆఫ్రా, నాస్రిన్, కేశవులు, సంగీత, మల్లికార్జున్, మైల్లీశ్వరి, ఫాతిమా, హాకీము విజయకుమార్ ,తదితరులు ,విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఏం కృష్ణంరాజు మాట్లాడుతూ. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని పెద్దలయెడల తల్లిదండ్రుల ఎడల గురువుల ఎడల గౌరవప్రదంగా మెలగాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చెడు సహవాసం చేయరాదని మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు.

# అదానీ సమర్పించు ది అమేజింగ్ ఇండియన్స్ అవార్డ్స్ 2025

### హైదరాబాద్ కు చెందిన ఏక్తా వివేక్ వర్మకి దక్కిన సత్కారం




శేరిలింగంపల్లి,ఆగష్టు13 (ప్రజాజ్యోతి) ప్రముఖ ఆంగ్ల వార్తా ఛానల్ టైమ్స్ నౌ అదానీ సమర్పించు అమేజింగ్ ఇండియన్స్ అవార్డ్స్ 2025ను దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా నిర్వహించింది.టైమ్స్ నౌ ప్రతి ఏడాది అమేజింగ్ ఇండియన్స్ అవార్డ్స్ ద్వారా సమాజంలో సానుకూల మార్పులను తీసుకొస్తున్న వ్యక్తులను గుర్తిస్తూ వారిని గౌరవిస్తుంది. ఈ ఏడాది కూడా ధైర్యం, దృఢ సంకల్పాలతో కూడిన నిస్వార్థ సేవ ద్వారా సమాజంలో మార్పు కోసం కృషి చేస్తూ ఎందరో జీవితాలలో వెలుగులు నింపిన 13 మంది అసాధారణ వ్యక్తులను సత్కరించింది.గృహ హింస,వేధింపుల నుంచి బయటపడిన వారికి సహాయం అందించడంలో చేస్తున్న కృషికి గాను ఏక్తా వివేక్ వర్మకు ఈ సత్కారం లభించింది .హైదరాబాద్‌కు చెందిన ఏక్తా... గృహ హింస, వేధింపుల నుంచి బయటపడినవారు ఆత్మవిశ్వాసంతో జీవితాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తున్నారు. 2012 వరకు ఏక్తా బెంగళూరులో కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం చేశారు. ఆ తర్వాత అప్పటికే భార్యను కోల్పోయి, ఇద్దరు చిన్న కుమార్తెలు ఉన్న వ్యక్తిని వివాహం చేసుకున్నారు.ఆ తర్వాత హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యారు.2016లో ఎమోషనల్ అబ్యూజ్, ఆరోగ్య సమస్యలను ఎదుర్కున్న తరువాత... గృహ హింస,వేధింపుల నుంచి బయటపడిన వారికి మద్దతుగా నిలిచేందుకు ఏక్తా ఫేస్‌బుక్‌లో ఒక సపోర్ట్ గ్రూప్‌ను ప్రారంభించారు.2017 నాటికి బాధితులు సహాయం కోసం ఆమెను సంప్రదించడం ప్రారంభించారు. 2023లో ఆమె ఇన్విజిబుల్ స్కార్స్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేశారు. ఇది లాభాపేక్షలేని సంస్థ. గృహ హింస, వేధింపులు, లింగ ఆధారిత వివక్షను ఎదుర్కొంటున్న వారి కోసం పనిచేస్తుంది.గృహ హింస,వేధింపుల నుంచి బయటపడినవారు సమాజంలో గౌరవంగా బతికేలా సహాయపడటం ఐఎస్ఎఫ్ లక్ష్యం.రాబోయే ఐదేళ్లలో 5,00,000 మంది బాధితులను చేరుకోవడం ఐఎస్ఎఫ్ లక్ష్యంగా పెట్టుకుంది.

## సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్



వికారాబాద్ ప్రతినిధి, ఆగస్ట్ 13(ప్రజా జ్యోతి): సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం ల తో పాటు అలీఖాన్ ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. తమ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ వ్యతిరేకించడం ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్ లను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఉద్యకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ పిటిషన్ దాఖలు చేయడంతో... గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. గతంలో కూడా దాసోజు శ్రవణ్ ఒక ఉద్యమ నేతగా సహచర ఉద్యమకారుడికి అన్యాయం చేయొద్దంటూ కోదండరామ్‌కి సైతం లేఖ రాశారని గుర్తు చేశారు. న్యాయం కోసం గవర్నర్ నిర్ణయంపై కోర్టుకు వెల్లిన ఆయనకు అనుకూలంగా తీర్పు రావడం సంతోషాన్నిచ్చిందని చివరకు న్యాయమే గెలిచిందన్నారు. సుప్రీం తీర్పుతోనైనా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి జ్ఞానోదయం జరగాలని ఆశించారు.

## ఆపదలో ఆదుకుంటున్న బివిజి ఫౌండేషన్

### వరద బాధితులకు నిత్యవసర సరుకులు 15 మందికి కిట్ల పంపిణి



బషీరాబాద్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి దేశం నాకేమిచ్చిందని అనేది కాదు నేను దేశానికి ఏమిచ్చాను అనే సూక్తితో ప్రజాసేవలో ముందుకు వెళుతున్న బివిజి ఫౌండేషన్ డాక్టర్ సంపత్ కుమార్ వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణానికి చెందిన మనసున్న మహారాజ్ డాక్టర్ సంపత్ కుమార్ బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో సోమవారం రోజు భారీ వర్షం కురవడంతో ఎస్సీ కాలనీలో ఇళ్లలోకి వరద నీరు రావడంతో నిత్యవసర సరుకులు నానిపోవడంతో కాలనీవాసులు చాలా ఇబ్బంది పడ్డారు. ఇట్టి విషయం తెలుసుకున్న బివిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజు వరద బాధితులకు15 కిట్ల నిత్యావసర సరుకులు ఏఎంసి చైర్మన్ మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, బషీరాబాద్ సునీల్ ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, రత్నప్ప నిత్యవసర సరుకులు కిట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ సోమవారం రోజు భారీ వర్షం కురవడంతో ఎస్సీ కాలనీలో ఇళ్లలోకి వరద నీరు రావడంతో నిత్యవసరసరకులు నానిపోయి వారికి ఇబ్బందిగా ఉందా నీ విషయం తెలుసుకున్న బివిజి ఫౌండేషన్ డాక్టర్ సంపత్ కుమార్ వరద బాధితులకు 15 కిట్ల నిత్యవసర సరుకులు పంపించినందుకు వారికి మా గ్రామం తరపు నుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో వరద బాధితులు మేము ఆపదలో ఉన్న విషయం తెలుసుకొని బీవీజీ ఫౌండేషన్ వారు నిత్యవసర సరుకులు పంపించినందుకు డాక్టర్ సంపత్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరద బాధితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ యొక్క వ్యక్తిగత కొత్త వ్యాపార ప్రీమియం

## ఇండివిజ్యువల్ న్యూ బిజినెస్ ప్రీమియం)

## క్యు1 ఎఫ్ వై26లో వై వై 21% పెరిగింది

**శేరిలింగంపల్లి,,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 2026 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఇండివిడ్యువల్ న్యూ బిజినెస్ ప్రీమియంలో (ఎన్బిపి) సంవత్సరానికొకసారి 21% వృద్ధిని సాధించింది. విస్తృత పంపిణీ వ్యవస్థ, పెరిగిన సగటు టికెట్ పరిమాణం మరియు బ్రాంచ్‌ల విస్తరణ ఈ వృద్ధికి ప్రధానచోదకశక్తులుగా నిలిచాయి. ఎన్బిపి క్యు1 ఎఫ్ వై25లో ₹212 కోట్ల నుండి క్యూ1 ఎఫ్ వై26లో ₹257 కోట్లకు పెరిగింది. క్యు1 ఎఫ్ వై26లో, శ్రీరామ్ లైఫ్ వ్యక్తిగత పాలసీలకు సగటు టికెట్ పరిమాణం (అంటే ప్రతి పాలసీకి సగటు ప్రీమియం) ₹24,799గా నమోదైంది, ఇది గత సంవత్సరం అదే త్రైమాసికంలో ₹15,192గా ఉండేది. ఇది బలమైన వృద్ధిని సూచిస్తుంది. అయితే, పోల్చి చూస్తే, ప్రైవేట్ జీవిత బీమా పరిశ్రమకు క్యూ 1 ఎఫ్ వై26లో సగటు టికెట్ పరిమాణం ₹87,373గా ఉంది.సగటు టికెట్ పరిమాణంలో ఈ గణనీయమైన వృద్ధి, వ్యక్తిగత కొత్త వ్యాపారం ఏపీఇ (వార్షిక ప్రీమియం ఈక్వివలెంట్) లో కూడా ప్రతిబింబించింది.ఇది ఏపీఈ క్యూ 1 ఎఫ్ వై26లో 9% పెరుగుదలతో ₹215 కోట్లకు చేరుకుంది, ఇది గత ఏడాది ఇదే కాలంలో ₹198 కోట్లుగా ఉండేది. ఎస్ఎల్ఐసి దేశంలోని మారుమూల ప్రాంతాలకు తన సేవలను విస్తరించేందుకు,ఆర్థిక చేరికపై తన అచంచలమైన నిబద్ధతను బలోపేతం చేసేందుకు వ్యూహాత్మక భాగస్వామ్యాలను క్రమబద్ధ ంగా మరింతగా శక్తివంతం చేస్తోంది.రక్షణ అనేది కొన్ని కొద్దిమంది మాత్రమే పొందే ప్రత్యేక హక్కు కాకూడదని.అది దేశంలోని ప్రతి కుటుంబానికి వారు ఎక్కడ నివసించినా, ఎంత సంపాదించినా దాని గురించి సంబంధం లేకుండా, ప్రాథమిక ఆర్థిక హక్కుగా ఉండాలి అని మేము విశ్వసి స్తున్నాము. అందుకే, ఈ వ్యూహాత్మక భాగ స్వామ్యాలు అత్యంత ప్రాధాన్యత కలిగివున్నాయని మేము భావిస్తున్నాము, అని క్రోమ్వెల్ అన్నారు

# చేయి చేయి కలుపుదాం...డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం,

## ధారూర్ ఎస్ఐ రాఘవేందర్,



**ధారూర్ ఆగస్ట్ 13(ప్రజా జ్యోతి )** చేయి చేయి కలుపుదాం.డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాంమని ధారూర్ ఎస్ఐ,రాఘవేందర్ అన్నారు.మాదక ద్రవ్యాల నిరోధకం పై బుధవారం నాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో ఎస్ఐ,ఎస్ రాఘవేందర్ విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ,నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు,అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని,నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతి నగర్ డివిజన్ లో సీసీ రోడ్డులకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ గాంధీ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ లో 97 లక్షలతో సి.సి. రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఏం.ఐ.జీ కాలనీలో సుమారు 97 లక్షల వ్యయంతో చేపట్టబోయే సి.సి. రోడ్ పనులకు బుధవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, రోడ్డు వేసే సమయంలో స్లోప్స్‌ను సక్రమంగా పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.డివిజన్ అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా కొనసాగుతోందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, నాగమణి, మాజీ సొసైటీ డైరెక్టర్లు నారాయణ గౌడ్, సుబ్బారావు,నీలకంఠ, సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్,బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు సంపత్ గౌడ్, సురేందర్, చిన్న, శ్రీనివాస్,లక్ష్మి ,రవి సంగమ్మ ,సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, పాల్గొన్నారు.

# దేశ స్ఫూర్తిదాయకమైన కథలతో పాఠశాల గోడలపై చిత్రాలు

## గ్లెన్‌డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ విద్యార్థుల ఘనత



**శేరిలింగంపల్లి,ఆగస్టు13 (ప్రజాజ్యోతి):** భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని,ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గ్లెన్‌డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు తమ పాఠశాల గోడలను సామాజిక సందేశాలు, సాంస్కృతిక కథనాలతో నిండిన శక్తివంత మైన కుడ్యచిత్రాలుగా మార్చారు.తద్వారా దేశభక్తి, సృజనాత్మకత, సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబించేలా ఒక ప్రత్యేక కళా చొరవను ప్రారంభించారు.వికసిత్ భారత్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ,ఈ ఉత్సాహభరితమైన కళాకృతులు భారతదేశ ప్రయా ణాన్ని గతం, వర్తమానం, భవిష్యత్తును భావి పౌరుల మదిలో చెరిగిపోని విధంగా ముద్రించాయి.వికసిత్ భారత్ కథలు: నేషన్ ఫస్ట్, ఆల్వేస్ ఫస్ట్' అనే శీర్షికతో చేపట్టిన ఈ చొరవలో 6 నుండి 10వ తరగతి వరకు చదవు తున్న 20 మందికి పైగా విద్యార్థులు కలిసి భారతదేశ సాంస్కృతిక వారసత్వం, శాస్త్ర సాంకేతిక రంగంలో దేశం సాధించిన పురోగతిని ప్రతిబింబించే కుడ్యచిత్రాలను చిత్రించారు.ఈ కుడ్యచిత్రాలు రెండు వైపులా రెండు శక్తివంతమైన చొరవలను ప్రదర్శిస్తాయి. ఒక వైపు, స్వచ్ఛ భారత్ అనేది పరిశుభ్రత, నిస్వార్థ సేవ, సమాజ సేవ పట్ల మన అంకితభావానికి చిహ్నంగా నిలుస్తుంది. మరోవైపు, ఆపరేషన్ సిందూర్ అద్భుత చిత్రణ అనేది మన దేశం గౌరవం, భద్రతను కాపాడటంలో ధైర్యమైన చర్యలు తీసుకోవాలనే దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది.ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గ్లెన్‌డేల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో, మేము ఏమి ఆలోచించాలో మాత్రమే కాకుండా ఎలా ఆలోచిం చాలో కూడా తెలిసిన ఆలోచనాపరులైన వ్యక్తులను రూపొందించడంపై దృష్టి పెడతాం.ఇలాంటి చొరవలు విద్యార్థులు తమ దృక్కోణాలను అన్వేషించడానికి, మన దేశ కథనానికి అర్థవంతంగా దోహదపడటానికి వీలు కల్పిస్తాయి అని అన్నారు.9వ తరగతి విద్యార్థి అద్వైత కొల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఈ రోజు మనం మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులను స్మరించుకోవడమే కాకుండా, భారతదేశం అప్పటి నుండి సాధించిన ప్రతి ఘనతను కూడా వేడుక చేసుకుంటాం.ఈ చొరవ ప్రగతిశీల, ఐక్య భారతదేశం కోసం నా కలలను వ్యక్తపరచడంలో నాకు సహాయపడింది. ప్రకాశవంతమైన,అభివృద్ధి చెందిన దేశం కోసం మా దార్శనికతను చిత్రించడానికి ఒక వేదికను ఇచ్చినందుకు గ్లెన్‌డేల్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు నా కృతజ్ఞతలు అని అన్నారు.

# జాగ్రత్తలు తీసుకుందాం మనల్ని మనం కాపాడుకుందాం.

## బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్.



**ధారూర్ ఆగస్ట్ 13(ప్రజాజ్యోతి**భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలను తీసుకొని మనల్ని మనం కాపాడుకోవాలని మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాగులు,కాలువలు,నదులు రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లారాదని గ్రామ అధికారులు ప్రజలను అప్ర మత్తం చెయ్యాలని నీరు అత్యధికంగా ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు ప్రజలు వెళ్లకూడదని నాలాలు,వాగులు ప్రవహిస్తున్న రహదారులు,రోడ్లు దాటరాదు.చెట్లకింద పాడైన భవనాల కింద శిథిలావస్థలో ఉన్న భవనాల కింద ఉండరాదని కరెంటు స్తంభాలు ముట్టుకోకూడదని వర్షాలకు రహదారులు చిత్తడిగా ఉంటాయి కాబట్టి వాహనాలు నెమ్మదిగా నడపాలి.చేపల వేటకు ఎవరు వెళ్లరాదాని అవసరమైతేనే ప్రయాణాలు చేయాలి.వర్షాల కారణంగా జాగ్రత్తలు తీసుకుందాం మనల్ని మనం కాపాడుకుందమని ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అప్రమత్తంగా ఉండాలని సూచించిన కమిషనర్



**జవహర్ నగర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో కమిషనర్ వసంత ఆధ్వర్యంలో వర్షాల కారణంగా కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ రోజు మునిసిపల్ కార్యలయం నందు వివిధ శాఖల అధికారులైన ఎలక్ట్రికల్, ఇరిగేషన్, పోలీస్,మెడికల్ , మునిసిపల్ అధికారులతో సమావేశం అయ్యారు. అందరూ అధికారులు 24 గంటలు ఆ ప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8074064746,9963996908 లో సంప్రదించాలని కోరారు. ఇట్టి సమావేశములో మునిసిపల్ డి ఇ మాధవ చారి, మేనేజర్ నగేష్ బాబు , ఆర్ ఓ వెంకటేశం , జూనియర్ అసిస్టెంట్ లు, వార్డు ఆఫీసర్స్,ఎలక్ట్రికల్ ఏ ఇ సాంబ శివ రావ్ , ఇరిగేషన్ ఏ ఇ స్వప్న , డాక్టర్ తేజస్విని , పోలీస్ కానిస్టేబుల్ శేఖర్,విజయేంద్ర, మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్**




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు13(ప్రజా జ్యోతి)**

రాగల 72 గంటల్లో భారీ స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ ప్రజలకు సూచించారు.ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని,శిథిలావస్థలో వున్న భవనాలు,ఇండ్లల్లో నివసించే వారు సైతం సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆయన సూచించారు.భారీ వర్షాల కారణంగా పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేస్తూ అత్యవసరం ఉంటేనే బయటకు రావాలి, వెదర్ అప్డేట్స్ ఫాలో అవుతూ పనులు షెడ్యూల్ చేసుకోవాలని,వర్షంలో వాహనం పై ప్రయాణించే వారు వాహనాల కండీషన్ పరిశీలించుకోవాలని వాహనదారులు నిదానంగా డ్రైవింగ్ చేయాల్సివుంటుందని, అలాగేభారీ వర్షాలున్నప్పుడు బయటకు రావొద్దని, ముఖ్యముగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడటం ప్రమాదకరమని, విద్యుత్ స్థంబాల దగ్గర్లో నిలబడటం, తాకడం చేయద్దని ప్రజలకు సూచించారు.ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను అప్రమత్తం చేశారు.ఏదైనా అత్యవసర సహాయం కొరకు డయల్ 100 లేదా 8712662301 కు సమాచారం అందించాలన్నారు.ప్రజల రక్షణ కొరకే పోలీసులు ఉన్నారని, విపత్కర పరిస్థితుల్లో వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాసేవలో తరించడమే తమ లక్ష్యం అన్నారు.

# కాంగ్రెస్ పై భారతీయ జనతా పార్టీ ఆగ్రహం



**మోదీ విజయాలను చూసి ఓర్వలేక విషం జిమ్ముతున్న కాంగ్రెసు పార్టీ**

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

**కాంగ్రెస్ పచ్చి అబద్ధాల పార్టీ**

**రాష్ట్ర నాయకుడు అందెబాబయ్య**

**షాద్ నగర్,ఆగస్టు 13(ప్రజాజ్యోతి):**

మూడవసారి ప్రధానమంత్రిగా అధికారంలో ఉన్న మోదీ సాధిస్తున్న విజయాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ కొత్త నాటకానికి తెర తీసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి విమర్శించారు. బిజెపిపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014కు ముందు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్రధాని మోదీ గుజరాత్ మోడల్ ను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న బిజెపి నినాదానికి భయపడి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బిజెపికి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారంటూ దుష్ప్రచారం చేశారని, దానివల్లనే కొన్ని సీట్లను పోగొట్టుకోవాల్సి వచ్చిందని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల తర్వాత హర్యానా, చత్తీస్ గడ్, మహారాష్ట్ర, ఢిల్లీ లాంటి చోట్ల ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ నాయకత్వం పై విశ్వాసం బీహార్ లో ఓడిపోతామని తెలిసి ఒక ఫేక్ క్యాంపెనింగ్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా రాహుల్ గాంధీకి రాజ్యాంగం మీద నమ్మకం ఉంటే ఎన్నికల కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. అఫిడవిట్ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఇలాంటి వ్యక్తుల పాలనలో దేశం దిగజారిన పరిస్థితుల్లో ప్రధాని మోదీ వచ్చాకే దేశం అభివృద్ధి పదంలో ముందుకు నడిచిందని అన్నారుఆపరేషన్ సిందూర్ తర్వాతనే భారతదేశపు గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని పేర్కొన్నారు. మనం ఎన్ని విమానాలు కూల్చాం.. ఎంత విజయం సాధించాం అని అడగాల్సింది పోయి మన విమానాలు ఎన్ని కూలిపోయాయి అంటూ అడగడం విడ్డూరంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తమ పదవులకు రాజీనామా చేసి, అదేవిధంగా తెలంగాణలో, కర్ణాటకలో కూడా రాజీనామాలు చేసి తిరిగి ఎన్నికల్లోకి రావాలని, అప్పుడు వాస్తవాలు బయటపడతాయని సవాల్ చేశారు. బీహార్లో ఎన్నికల కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తూ రోహింగ్యాల ఓట్లను తొలగిస్తుందని, దీనివల్ల కాంగ్రెస్ కు చేకూరి నష్టం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా తన పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. మీరు గెలిచితే ఎన్నికలు సక్రమంగా జరిగినట్టు, లేకపోతే అక్రమంగా జరిగినట్టు భావించడం సమంజసం కాదన్నారు. గతంలో 300కు పైగా సీట్లు సాధించిన మేము ప్రజల తీర్పు వల్ల 240 సీట్లకు వచ్చాము. ప్రజా తీర్పును గౌరవించాం. అంతేకానీ కాంగ్రెస్ నాయకుల లా. ఈవీఎంల మీద నేరాన్ని తోయలేదని అన్నారు. దేశం ప్రస్తుతం కుటుంబ పాలన లేని ముక్త కాంగ్రెస్ ను కోరుతుందని అన్నారు. అభివృద్ధి, సుపరిపాలన, సామాజిక న్యాయం ప్రజలు కోరుకుంటున్నారని, అది నరేంద్ర మోదీ వల్లనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. మోదీ పాలనలో దేశం వికసిత భారత వైపు ప్రయాణిస్తుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపణలు మాని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గానికి సాగునీటిని అందిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. బిజెపి పై బురద చల్లడం మానేసి గ్రామీణ రహదారులపై శ్రద్ధ చూపాలన్నారు.

**కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలు: అందె బాబయ్య**

బీహార్ ఎన్నికల నేపథ్యంలోనే ఓట్ల చౌర్యం అంటూ కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య ధ్వజమెత్తారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ఏం సాధించాడో చెప్పాలన్నారు. అతను ప్రధాన మంత్రి అయితే దేశాన్ని అమ్ముకుంటాడు అనే ఉద్దేశంతోనే ప్రజలు అతనికి విజయాన్ని అందించలేదన్నారు. ప్రధానిగా నరేంద్ర మోదీ సాధిస్తున్న విజయాల గురించి ప్రపంచమంతా మాట్లాడుకుంటుందన్నారు. అభివృద్ధిలో, ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని నాలుగో స్థానానికి తీసుకువచ్చిన ఘనత మోదీకి దక్కుతుందన్నారు. రేపు మాపు మూడవ స్థానానికి భారత్ చేరబోతుందని, ఇదే జరిగితే తనకు భవిష్యత్తు ఉండదన్న ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ మా దిగజారుతున్నారని ఆరోపించారు. నరేంద్ర మోదీ ఉన్నంతవరకు కాంగ్రెస్ అధికారంలోకి రాదని, రాహుల్ గాంధీ ఆశలు వదులుకోవాలని జోస్యం చెప్పారు. నరేంద్ర మోదీని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు లేదని స్పష్టం చేశారు. ఒక ఉచిత బస్సు తప్ప కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదని, ఎమ్మెల్యే వాటిపై దృష్టి సారించాలని అన్నారు. నరేంద్ర మోదీ ని కించపరిచే వ్యక్తులు నామరూపాలు లేకుండా పోతారని సవాల్ చేశారు. దొంగ ఓట్లు ఉంటే తీసేయమని చెప్పండి.. దానికి ఎవరు అభ్యంతరం చెప్పరు.. కానీ ఇలాంటి నాటకాలు వాడడం కరెక్ట్ కాదని హెచ్చరించారు. భారతదేశంలో అగ్ర దేశంగా మార్చాలని బిజెపి ముందుకు సాగుతుందని కాంగ్రెస్ నాయకులు గానీ, ఎమ్మెల్యే గాని ఇకనైనా ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని హితువు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి, రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్, చెట్ల వెంకటేష్, ప్రశాంత్, వంశీ, మల్చలం మురళి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి దేశ ప్రజల హక్కులను కాలరాసే ప్రయత్నం

**బిజెపి దేశ ప్రజల హక్కులను కాలరాసే ప్రయత్నం**

**వి జగదీశ్వర్ గౌడ్ అనిల్ కుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):**

భారతదేశ సమగ్రతను, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ,మోదీ నేతృత్వంలోని బీజేపీ పార్టీ అధికారంలోకి రావడానికి రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసి, దేశ ప్రజల హక్కులను కాలరాసే కుట్ర పన్నింది. డా బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును కూని చేస్తూ ఓట్ చోరీ కి వ్యతిరేకంగా భారత విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా జోరు వానను సైతం లెక్కచేయకుండా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో అండగా నిలిచింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్,నియోజ కవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి,అనిల్ కుమార్ యాదవ్,యువజన కాంగ్రెస్ మాజీ నియోజకవర్గం అధ్యక్షుడు రాజన్,కంటెస్టెడ్ కార్పొరేటర్లు సామ్యూల్ కార్తీక్,నాగమణి భాషిపాక యాదగిరి, యువజన,విద్యార్థి, మహిళా విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడండి



## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో కృష్ణయ్య

**కేశంపేట ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి)**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తూచా తప్పకుండా పాటించాలని కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో మరియు పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో కిష్టయ్య సమక్ష సమావేశం ఏర్పాటు చేశారు ముందస్తు చర్యగా24/7 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు అత్యవసర సమయాల్లో ఈ నెంబర్లకు కాల్ చేయవలసిందిగా తెలిపారు అసిస్టెంట్ రవీందర్ రెడ్డి 9989190025 జూనియర్ అసిస్టెంట్ నర్సింలు 9704538245 టైపిస్ట్ జయప్రకాష్ 9885375384 నంబర్లకు ఫోన్ చేయవలసిందిగా కోరారు మూడు నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు మండలంలోని చెరువులు ఎక్కడైనా తెగిపోయే పరిస్థితి ఉంటే తూములు అలుగులు వరదనీటి ప్రభావంతో కొట్టుకుపోయే ప్రమాదం ఉంది కనుక ముందస్తు చర్యగా ఇసుక బస్తాలు నింపి తయారు పెట్టుకోవాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సూచించారు విద్యుత్తు స్తంభాలు గ్రామాలలో మరియు పొలాలలో ఎక్కడ అయినా ఒరిగిన స్తంభాలు లేకుండా చూడాలని లూజ్ వైర్లు తొలగించాలని బోరు మోటర్ దగ్గర స్టార్టర్లు డబ్బాలు తెరిచి ఉంచకుండ రైతులను అప్రమత్తం చేయాలని విద్యుత్ అధికారులకు తెలిపారు అధిక వర్షాల వలన వాగులు వచ్చే అవకాశం ఉన్నందువలన ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా కేశంపేట మండలంలోని లింగం ధన నుండి తొమిరేకుల వాగు కాకునూరు నుండి లేమామిడి వాగు పాటిగడ్డ వాగు సుందరాపురం వాగుల దగ్గర ప్రజలు వెళ్లకుండా కంచె ఏర్పాటు చేసి బార్గెట్లను పెట్టి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు చెరువులలో చేపలు పట్టకుండా గ్రామపంచాయతీ సిబ్బందిని ఉంచాలని ఆదేశించారు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని మంచినీటి పైప్లైన్ల లీకేజీలు వెంటనే సరి చేయాలని వాటర్ ట్యాంకులు శుభ్రం చేసి

క్లోరేషన్ చేసిన తరవాత వాటర్ పరిశీలించి వదలాలని తెలిపారు అదేవిధంగా ప్రజలు ఇంటి ముందల నీటి నిలువ లేకుండా చూసుకోవాలని ప్రజలు అనారోగ్య బారిన పడకుండా నీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాత తాగాలని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు భారీ వర్షాలు పడుతున్నందున గ్రామాలలో మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని రోడ్ల పక్కన పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించాలని మార్కెట్లో మాంసం అమ్మే షాపుల్లో పారిశుద్ధ జాగ్రత్తలు పాటించేటట్లు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు గుంతలలో నీటి నిలువ తొలగించి దోమల నివారణను అరికట్టాలని పంచాయతీ కార్యదర్శులకుతెలిపారు శిథిలావస్థలో ఉన్న ఇండ్లును గుర్తించి ఆఇండ్లలో ఉన్న కుటుంబ సభ్యులను పునరావాస కేంద్రాలకు తరలించాలని పంచాయతీ కార్యదర్శులను సూచించారు ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్స్ ఏపీఓ అజిత్ అహ్మద్ వనమోత్సవ కార్యక్రమం గురించి మాటల్లో ఇచ్చిన టార్గెట్ల ప్రకారం మొక్కలు నాటడం ప్రారంభించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అజాం అలీ వ్యవసాయ శాఖ అధికారి శిరీష విద్యాధికారి

చంద్రశేఖర్ నర్సింగరావు ఇరిగేషన్ ఏఈ గీత ఎలక్ట్రికల్ ఏఈ శ్వర్ ఏఎస్ఐ అజీజ్ ఏపీవో వైద్యాధికారి దివ్య

అంగన్వాడి సూపర్వైజర్ సమత పంచాయతీ కార్యదర్శిలు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

## 18వ డివిజన్ ఆనంద్ నగర్ ఎంక్లేవ్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర





**రాజేంద్రనగర్, ఆగష్టు 13 (ప్రజా జ్యోతి)**

100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు అవుతుందని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళ వారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వ డివిజన్ ఆనంద్ నగర్ ఎంక్లేవ్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పమన్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోకర సురేష్ గౌడ్, డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ వెంకటప్ప, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే సహించేది లేదు

## పూల్‌బాగ్‌కాలనీలో అంతర్గత వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ పరిధిలోని పూల్ బాగ్ కాలనీ లో పెండింగ్ లో ఉన్న అంతర్గత వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్ల ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పంజా రాంచందర్ ముదిరాజ్, మహ్మద్ ఖాజా, మల్లారెడ్డి, కాలనీ అధ్యక్షులు పసునూరి సభాపతి రెడ్డి, పూల్ బాగ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎం. పెంటయ్య, దొంతిరి సోమిరెడ్డి, పాండు, నాగేశ్వర్ రావు, బీఎన్ రావు, బి. సుధాకర్, త్రికోటేశ్వర్ రావు, ఉమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# భరత్ నగర్‌లో కుంగిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టండి

## కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి) :**

ఇటీవల పడ్డ భారీ వర్షాల కారణంగా భరత్ నగర్ లో కుంగిపోయిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధికారులు సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ కాలనీలో జలమండలి ట్రాన్స్ మిషన్ శాఖ వారు వాటర్ లైన్ పెద్ద లైన్ వేసే పనిలో భాగంగా రోడ్డును తవ్వారు. ఈ మేరక రోడ్డు పూడ్చే పనులు నాణ్యతతో వేయకపోవడం వల్ల మంగళవారం లోడుతో ఉన్న లారీలు రావడంతో రోడ్డు మధ్యలో వర్షం కారణంగా దిగబడి పోయిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ పండాలో సతీష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో జీఎం రాజశేఖర్, మేనేజర్ వివేక్ లతో చర్చించి రానున్న వినాయక చవితి సందర్భంగా పెద్ద ట్రక్కులు, లారీలు వినాయక నిమజ్జనానికి ఊరేగింపుతో వెళ్తాయి. కాబట్టి మళ్లీ రోడ్డు కుంగిపోయే పరిస్థితి రాకుండా రోడ్డును పరీక్షించి సరిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, పవన్ రెడ్డి, సురేష్ నాయుడు, సుదర్శన్ రెడ్డి, ఉమావతి గౌడ్, జ్యోతి గౌడ్, విజయ్ కుమార్, సోమయ్య, సాంబశివారెడ్డి, పుట్లి బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. వర్షాల కారణంగా బస్తీలోని పలు ప్రాంతాల్లో ఇసుక చెత్తాచెదారం రోడ్లపై చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన చంద్రారెడ్డి జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా బుధవారం జిహెచ్ఎంసి సిబ్బంది ఆయా ప్రాంతాల్లో చేరుకుని రోడ్లపై ఉన్న చెత్తాచెదారాన్ని, ఇసుక, మట్టిని ఇతర వ్యర్థాలను తొలగించారు. పనులను పరిశీలించిన చంద్ర రెడ్డి మాట్లాడుతూ అత్యవసరం అయితే తప్ప వర్షాల్లో బయట తిరుగవద్దన్నారు. వర్షాలతో కలిగే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సానిటేషన్ సూపర్వైజర్ రాములు, నేతలు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు రేషన్ కార్డులు

**ఘట్ కేసర్ ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి )** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి లో నూతన రేషన్ కార్డులు పంపిణి చేసారు, ఘట్ కేసర్ మండల అధికారులు, రేషన్ డీలర్, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురా లు ఎర్ర మాధవి రాజు, పార్టీ సీనియర్ నాయకులు ఎం, డి నవాబ్, నవాజ్, పోచారం మున్సిపల్ ఎస్సి సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు శబ్బు, ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొన్నారు,

## భూదాన్ కాలనీలో నాలా సమస్యల పరిష్కారానికి కృషి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు13(ప్రజా జ్యోతి)** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు భూదాన్ కాలనీలో వర్షం పడినప్పుడల్లా డ్రైనేజీ నీరు పొంగిపొర్లి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ సమస్యతో విసిగిపోయిన కాలనీ వాసులు తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్‌ను కలసి తమ ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికుల విన్నపంపై స్పందించిన శ్రీనివాస్ గౌడ్ వారితో కలిసి భూదాన్ కాలనీని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యేను సంప్రదించి నాలా సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల ఎప్పుడూ స్పందిస్తూ సహాయం అందిస్తున్న శ్రీనివాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూదాన్ కాలనీ మాజీ ప్రెసిడెంట్ షేక్ లాల్ మొహమ్మద్, జాయింట్ సెక్రెటరీ నిరంజన్ వలి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



### కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ ఫేజ్ 3 కాలనీ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు స్థలం పరిశీలింపు నిమిత్తం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు, ఎమ్మెల్యే సహకారంతో ఓపెన్ జిమ్ శాంక్షన్ అయిన సందర్భంగా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కాలనీ అసోసియేషన్, కాలనీ వాసులతో కలసి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసే స్థలం పరిశీలించారు. ఈ మేరకు పనులను వెంటనే మొదలుపెట్టేలా చూడాలని తెలిపారు. అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడలి

### రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** హర్ ఘర్ తిరంగా యాత్ర లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న చహర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా,గచ్చిబౌలి డివిజన్‌లోని గోపనపల్లి గ్రామం,మంజీర డైమండ్ హైట్స్ కాలనీలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొని ప్రతి ఇంటిపై గర్వంగా జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిస్తూ, త్రివర్ణ పతాకాలను పంపిణీ చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలునిచ్చిన విధంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భారతదేశంపై గౌరవం పెరిగేలా చేయాలన్నదే లక్ష్యమన్నారు అన్ని డివిజన్లలో, బూత్ స్థాయిలో తిరంగ యాత్ర విజయవంతం చెయ్యాలని నాయకులు,కార్యకర్తలను కోరారు, తాను కూడా స్వయంగా జాతీయ పతాకాన్ని ఎగురవేస్తానని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివా సింగ్, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, దయాకర్,స్వామి గౌడ్,సురేందర్ ముదిరాజ్, మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి, నరసింహ రావు,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు సామ్రాట్ గౌడ్, కవితా భాయ్,మహిళా మోర్చ డివిజన్ అధ్యక్షురాలు ఉదయ లక్ష్మీ, డివిజన్ నాయకులు బబ్లూ,జితేందర్ సింగ్,రేవతి, శేషి, బెనర్జీ, సత్యనారాయణ, ఆశావరి,శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గజం భూమి కి పదివేల రూపాయలు విరాళం ఇచ్చిన మైసిగండి నివాసులు కొర్ర శ్రీను సునీత దంపతుల






**మహేశ్వరం, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి)** మాతృదేవోభవ అనాథ ఆశ్రమం ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు ఆశ్రమ నిర్మాణానికై గోమాతల సంరక్షణకై గోశాల నిర్మాణానికి స్వంత స్థలం కోసం భూదాన యజ్ఞం శాశ్వత సొంత స్థలం,భవన నిర్మాణం కోసం ఈ యొక్క భూదానయజ్ఞం బృహత్తరమైన సేవా కార్యక్రమంలో మానవతా హృదయులు రంగారెడ్డి జిల్లా,కడ్తాల్ మండలం,మైసిగండి నివాసులు కొర్ర శ్రీను-సునీత దంపతుల కూతురు సంజన పుట్టినరోజు సందర్భంగా ఒక గజము భూమి కోసం తమవంతు సహాయంగా 10,000/- ఆర్థిక సహాయం అందించి తమ సేవాతత్పరతను చాటారు. భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయం ఆశ్రమానికి అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఆశ్రమం ఫౌండర్ గిరి మాట్లాడుతూ ఈ భూదానయజ్ఞం కార్యక్రమంలో భాగంగా మీ పుట్టినరోజులు, పెళ్ళిరోజులు ఇతర కార్యక్రమాలు ఉన్నపుడు ఒక గజం భూమి కోసం పదివేయ్యిల రూపాయల చొప్పున మీకు తోచిన సహాయన్ని అందించగలరని కోరారు. దిక్కుమొక్కు లేని ఈ యొక్క అభాగ్యుల సహాయార్థం ప్రతి ఒక్కరు సహాయం అందించాలని కోరారు.ఏవరైనా దాతలు సహాయం చేయాలని ఫౌండర్ చైర్మన్ గట్టు గిరి 9347513830 ను సంప్రదించాలని కోరారు.

# భారీ వర్షాలకు బయటకు రావొద్దు

**మరో 4రోజుల పాటు భారీ వర్షాలు**

**మీర్ పేట కాలనీల ముంపునకు బీఆర్ఎస్ నేతలే కారణం**

**ట్రాంక్ లైన్ అవినీతిని పెకిలిస్తాం**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్**



మహేశ్వరం, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి)
దొంగే దొంగ అన్న చందంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, నేతల తీరు ఉందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఎద్దేవా చేశారు.మీర్ పేట కార్పొరేషన్ లో మిథిలానగర్ సహా పలు కాలనీలు వరద ముంపునకు గురికావటానికి ప్రధాన కారణం బీఆర్ఎస్ పాలకులు కాదా అని కిచ్చెన్న ప్రశ్నించారు.ట్రంక్ లైన్ పనులకు రూ.18కోట్లు, మూడు చెరువుల అభివృద్ధికి రూ.6కోట్లు ఖర్చు చేసి ప్రజాధనం వృధా చేశారని కేఎల్ఆర్ మండిపడ్డారు. ఈ పనుల్లో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కాంగ్రెస్ నేతలు ఇన్నేళ్లుగా వరద ముంపునకు స్థానిక ఎమ్మెల్యే ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. వరద బాధితులను పరామర్శిస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు తప్పా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేని అసమర్థులాలని లక్ష్మారెడ్డి ఆరోపించారు.వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని లక్ష్మారెడ్డి అన్నారు. మరో 4 రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున్న అవసరమైతే తప్పా బయటకు రావొద్దని కిచ్చెన్న అన్నారు.రంగారెడ్డి జిల్లా సహా ఉత్తర తెలంగాణ, రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయని వాహనదారులు, విద్యార్థులు, రోగులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాతావరణశాఖ, రెడ్ అలర్ట్ జారీ, అధికారుల హెచ్చరికలను ప్రజలు పాటించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.మహేశ్వరం నియోజక వర్గంలో వరద, ముంపు ప్రజలకు సహాయం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు, కేఎల్ఆర్ యువ సేన, సోషల్ మీడియా వారియర్స్, తన వ్యక్తిగత సిబ్బంది అందుబాటులో ఉండాలని కెఎల్ఆర్ సూచించారు.

# మాట ఇచ్చి నెరవేర్చిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్




షాద్ నగర్,ఆగుష్టు 13(ప్రజాజ్యోతి): షాద్ నగర్ పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యవర్గం ,ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను కలసి కోర్టు లో పలు అభివృద్ధి పనులకు గాను వినతిపత్రం సమర్పించారు. వెంటనే ఏమెల్యే స్పందించి కోర్టు ఆవరణలో సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ సాధారణ నిధులు రూ 10 లక్షలు కేటాయించి సి సి రోడ్డు వేయడం జరిగింది. బుధవారం స్వయంగా స్థానిక నాయకులు ,బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సి సి రోడ్డు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. మాట ఇచ్చి కోర్టు ఆవరణలో సి సి రోడ్డు వేయించిన ఎమ్మెల్యేకు,భార్ అసోసియేషన్ తరపున కృతజ్ఞలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు జి ,శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ షాద్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి శ్రీశైలం గౌడ్,రాజేందర్ రెడ్డి,
బాలరాజు గౌడ్,,రాజు నాయిక్, న్యాయవాదులు పెబ్బే శ్రీశైలం,చంద్రశేఖర్ యాదవ్, చెట్ల శంకర్,, చిన్న స్వామి,నరేంద్రనాథ్, రూప్ సింగ్,మణికంఠ, గంగమోని సత్తయ్య అంజి యాదవ్,తదిరులు పాల్గొన్నారు.

---

# దుండిగల్ మున్సిపాలిటీ మౌలిక సదుపాయాల కోసం 78 కోట్ల 34 లక్షలు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఆగష్టు 13(ప్రజా జ్యోతి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ కి మౌలిక సదుపాయాల కోసం 78 కోట్ల 34 లక్షలు నిధులు కేటాయించడం పై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి .. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ లోని గత కొని సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోని విధంగా బి ఆర్ ఎస్ పార్టీ పరిపాలించారు.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు అదేవిందంగా నియోజకవర్గంలోని దుందిగల్ మున్సిపాలిటీలో ప్రతి బస్తిలకి మౌలిక సదుపాయాలకు నిధులు మంజురవటం దుండిగల్ మున్సిపాలిటీ ప్రజలకు ఒక గొప్ప వరం అని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి గ్రంధాలయ చైర్మన్ బొంగునూరు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బల్ రాజ్, శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, సాదు యాదవ్, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రపంచ చాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన హైదరాబాద్ సెయిలర్లు




హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) : హైదరాబాద్‌కు చెందిన 14 ఏళ్ల యువ సెయిలర్లు వినోద్ దండు, బద్రీనాథ్ నిరుడు ప్రపంచ వేదికపై సత్తా చాటారు. చెక్ రిపబ్లిక్‌లోని లేక్ లిప్నోలో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఏడు యూరోపియన్ దేశాలు, ఆస్ట్రేలియా, భారత్ నుంచి వచ్చిన 104 బోట్లతో కూడిన అంతర్జాతీయ బృందాలను వినోద్, బద్రీనాథ్ అండర్ 17 క్యాడెట్ క్లాస్‌లో ఆశ్చర్యపరిచారు. మొత్తం 12 రేసుల్లో రెండు సింగిల్-డిజిట్ స్థానాలను, అందులో ఒక రేసులో రెండో స్థానాన్ని కూడా సాధించారు. ఓవరాల్‌గా 14వ స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకున్నారు. సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఈ యువకులు యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. హెడ్ కోచ్ సుహీమ్ షేక్, మాజీ జాతీయ చాంపియన్ అయ్యాజ్ షేక్ పర్యవేక్షణలో కేవలం రెండు నెలల కఠిన శిక్షణతోనే క్యాడెట్ క్లాస్‌లో ప్రపంచ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించడం విశేషం.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చెయ్యండి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు.**



కుత్బుల్లాపూర్ ఆగష్టు 13(ప్రజా జ్యోతి) ఈ నెల ఆగష్టు 20 నుండి 22వరకు కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం లో నిర్వహిస్తున్నామని ఆ మహాసభల విజయవంతం కోసం అందరు సహకరిచాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబాశివరావు అన్నారు. ఈ మహాసభల విజయవంతం కోసం నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఇంచార్జి కోలాన్ హనుమంత్ రెడ్డి కలవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ తెలంగాణా రాష్ట్ర 4వ మహాసభలకు రాష్టం లోని 33జిల్లాల నుండి ఎంపిక చెయ్యబడిన 1000మంది ప్రతినిధులు పాల్గొంటారని,3 రోజుల పాటు జరిగే చర్చల్లో పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజల సమస్యలు భవిష్యత్తులో పార్టీ ఉద్యమ నిర్మాణం కోసం తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ ఎదుగుదల కోసం సూచనలు సలహాలు ఇచ్చి రాబోవు 3సంవత్సరాల కోసం దిశా నిర్దేశం చేస్తారని అన్నారు.ఈ మహాసభలకు అనేక పోరాటాలను నిర్వహించి జైలు జీవితాలను అనుభవించిన ఉద్యమకారులు, మేధావులు,యువకులు, విద్యార్థులు,కార్మికులు సంఘాల నాయకులు పాల్గొంటారని అన్నారు. కొలను హనుమంత్ రెడ్డి కూనంనేని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్,రాష్ట్ర నాయకులు ఏసురత్నం,సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శులు స్వామి,శ్రీనివాస్, నాయకులు యాదయ్య, దస్తగిరి,సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జి.కె.ఆర్ పాఠశాల ఆధ్వర్యంలో నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష




**హైదరాబాద్, ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి) :** జి.కె.ఆర్ పాఠశాల ఆధ్వర్యంలో నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30కి పైగా విద్యార్థులు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను రాశారు. విద్యార్థులు వారు గత 5 నెలలుగా నేర్చుకున్న నైపుణ్యాలను ప్రదర్శించి తమ ప్రతిభను చూపించారు. ఈ సందర్భంగా జి.కె.ఆర్.హై స్కూల్ సంచాలకులు జి.అక్షయ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే తమ విద్యార్థులు ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని విజయవంతులుగా ఉండాలని కోరారు. నాయక్ బుదోకాన్ కరాటే అకాడమీ అధ్యక్షులు పి.గణేష్ నాయక్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశం ఇచ్చినందుకు పాఠశాల సంచాలకులు గి.అక్షయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.కె.ఆర్ హై స్కూలు కరాటే శిక్షకులు ఎస్.హేమంత్ కుమార్, కె.రవీందర్, స్నేహ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ కీలక ఒప్పందం

### హైదరాబాద్ లో అత్యాధునిక 800 పడకల ఆసుపత్రి




**హైదరాబాద్, ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి) :** ఎస్ఎల్జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ సంస్థలు ఒక వ్యూహాత్మక నిర్వహణ ఒప్పందంపై సంతకాలు చేశాయని ఎస్ఎల్జీ హాస్పిటల్స్ చైర్మన్ దండు శివ రామ రాజు, అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ చైర్మన్ డాక్టర్ అజెంక్య పాటిల్ లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీని ద్వారా హైదరాబాద్‌లోని నిజాంపేటలో 800 పడకల అత్యాధునిక మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రిని కలిసి నిర్వహిస్తాయని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందించడమే ఈ రెండు సంస్థల లక్ష్యం అన్నారు. ఈ కొత్త ఆసుపత్రిలో అత్యవసర చికిత్స, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వాటికి మంచి వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు వైద్యం కోసం వేరే చోటుకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుం దన్నారు. ఆసుపత్రి నిర్మాణాన్ని దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఒక్కో దశ పూర్తయిన తర్వాత కొత్త సేవలను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సంస్థకు చెందిన అభయ్ అహుజా ఈ భాగస్వామ్యం దేశంలోనే ఇతర ఆరోగ్య సంస్థలకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు.

# వరదల్లో చిక్కుకున్న వారిని ఆదుకోండి

### లోతట్టు ప్రాంతాల వారికి సహాయం అందించాలి

### జలమయమైన ప్రాంతాల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

### కేటీఆర్ స్ఫూర్తితో సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని రవీందర్ యాదవ్ పిలుపు

### రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని స్పష్టం

### సీఎం రేవంత్ రెడ్డిపై రవీందర్ యాదవ్ ఆగ్రహం



**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో హైదరాబాద్ లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై,లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వారికి అండగా నిలవాలని భారాస సీనియర్ నేత, శేరిలింగంపల్లి బిఆర్ఎస్ యువనేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ విపత్కర పరిస్థితుల్లో బీఆర్ఎస్ శ్రేణులు,ప్రజా ప్రతినిధులు వర్ష బాధితులకు అండగా నిలవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పార్టీ శ్రేణులను కోరారు. శేరిలింగంపల్లిలోని హైటెక్ సిటి, చందానగర్, మాదాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాలతో పాటు కొండాపూర్, మదీనా గూడ, హఫీజ్ పేట్ లల్లో గులాబీ శ్రేణులు సహాయ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.ఇప్పటికే అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నా లేకపోయినా, ప్రతిపక్షంగా మన బాధ్యత ఎక్కువని, ప్రజలకు అండగా నిలిచేలా ముందుకు రావాలని కోరారు. బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు,పాలు, ఆహారం,మందులు,బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు.అత్యవసర వైద్య అవసరాల కోసం కూడా అవసరమైనచోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందిందన్నారు.దాన్ని కొనసాగించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయ్యిందన్నారు. వరద నీరు సరిగా వెళ్లేలా చూడాల్సిన బాధ్యతను మరిచి రాజకీయాలకు మాత్రమే పరిమితం అవుతున్నారని మండిపడ్డారు.ఈ విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా నిలుద్దామని రవీందర్ యాదవ్ సూచించారు. తమ తమ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాల్లో కేటీఆర్ స్ఫూర్తితో పాల్గొనాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రంగా ప్రభుత్వం చర్యలు

### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

### బండ్లగూడ మున్సిపల్ కార్యాలయంలో నశ ముక్త భారత్ కార్యక్రమం

### పాల్గొని అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించిన కమిషనర్ శరత్ చంద్ర





**రాజేంద్రనగర్, ఆగష్టు 13 (ప్రజా జ్యోతి)** డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. సామాజిక న్యాయ సాధికారత సంస్థ వారి సూచనల మేరకు నశ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అన్నారు. డ్రగ్స్ అమ్మకం కొనుగోలు అక్రమ రవాణా చేసిన వారిని సహించకూడదన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్మినట్లు వాడినట్లు తెలిస్తే నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రైతు రాష్ట్రంగా చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నార న్నారు. యువత జలసాలకు అలవాటు పడి సరదా గా మత్తు పదార్థాలకు చేరువైతే తిరిగి దాన్ని మాన డం చాలా కష్టమన్నారు. కళాశాలలో, కార్పొరేట్ సంస్థలలో, కంపెనీలలో డ్రగ్స్ పై యాజమాన్యాలు అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఆర్ఓ శివకుమార్, ఎఈఈ రాజ్ కుమార్, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టె ంట్లు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా దేశభక్తి జాతీయ భావాలతో ఉండాలి

**మండల కేంద్రంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ**

**ర్యాలీలో ఆకట్టుకున్న భారీ జాతీయ పతాక ప్రదర్శన**


**జాతీయ జెండాను ఎగరేసి సమైక్యత భావం చాటాలి**

**మేళవించిన దేశభక్తి జాతీయ సమైక్యత స్ఫూర్తి**



యాచారం, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి): ప్రధాని మోడీ పిలుపు మేరకు మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో సాగర్ రహదారిపై ఆకట్టుకునే భారీ జాతీయ పతాక ప్రదర్శనతో బిజెపి శ్రేణులు "హర్ ఘర్ తిరంగా ర్యాలీ" నిర్వహించారు. పాల్గొన్న ఆయా పాఠశాలల విద్యార్థులు, ప్రజలతో కలిసి బస్టాండ్ నుంచి యాచారం కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ర్యాలీని నిర్వహిసు_న్నట్లు చెప్పారు. ఆపరేషన్ సింధూర్ లో దేశ సైనికుల వీరత్వానికి ప్రతీకగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశం పట్ల భక్తిని చాటాలన్నారు. ర్యాలీ ద్వారా ప్రతి పౌరునిలో దేశం పట్ల ప్రేమ, గౌరవం, దేశభక్తి మరింత పెంపొందించుకోవాలన్నారు. జాతీయ పతాకంతో ఉన్న సంబంధాన్ని కేవలం అధికారిక కార్యక్రమాలకే కాకుండా ప్రతివారు వ్యక్తిగతమైన అనుబంధంగా మార్చుకోవాలన్నారు. ఈ క్రమంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళపై జాతీయ జెండాను ఎగురవేసి సమైక్యత భావాన్ని చాటాలన్నారు. ప్రజలందరూ దేశభక్తి జాతీయ భావాలతో సమైక్యంగా కలిసి మెలిసి ఉండాలన్నారు. విద్యార్థులు, ప్రజలు జాతీయ జెండాలు ఎగరేస్తూ, దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, జాతీయ సమైక్యత స్ఫూర్తిని మేళవిఁచారు. ర్యాలీలో అశేషంగా పాల్గొన్న విద్యార్థులకు, ప్రజలకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, రాష్ట్ర నాయకులు గోగికార్ రమేష్, పుప్పాల శాంతికుమార్, మాజీ సర్పంచ్ ఆర్ విజయ్ కుమార్, నారిమల్ల రమేష్, మండల కేంద్రంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐటీసీ సన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నూతన యాడ్ ఫిలిం రూపకల్పన




హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) : రోజూవారీ లంచ్ దినచర్యల్లో తీపి లోటును గుర్తించి, సన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీ కొత్త యాడ్ ఫిల్మ్ ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కట్స్, కేక్స్ క్లస్టర్ విభాగ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హ్యారిస్ షేర్ మాట్లాడుతూ కంపెనీ వారి 'హర్ టిఫిన్ కి స్వీట్ ఎండింగ్' కాంపైన్ లో భాగంగా షా రుఖ్ ఖాన్ ను ఈ యాడ్ చూపిస్తుందన్నారు. ఇంట్లో లేదా రెస్టారెంట్లలో భోజనాలు తరచుగా డిజర్ట్ తో ముగుస్తుందని, టిఫిన్ లో డిజర్ట్ ఉండటం చాలా అరుదు అని సంబంధిత అవగాహన పొందుతూ బ్రాండ్ 'హర్ టిఫిన్ కి స్వీట్ ఎండింగ్'ని పరిచయం చేసిందన్నారు. ఈ కొత్త ఫిల్మ్ రోజూవారీ తల్లిదండ్రుల ప్రేమను, డార్క్ ఫాంటసీని నిర్వచించే ఆహ్లాదకరమైన వినోదంతో అద్భుతంగా అల్లుకుందని అన్నారు. ఈ ఫిల్మ్ కనక్షన్, ఆనందాల యొక్క ఈ చిన్న క్షణాలను సంబరం చేస్తుందన్నారు. తమ సిగ్నేచర్ మోల్టెన్ చాకో ఫిల్లింగ్, స్మార్ట్, సింగిల్ సర్వ్ ప్యాకేజింగ్ తో డార్క్ ఫాంటసీ చాకో ఫిల్స్ ఆధునిక రోజుల టిఫిన్ కోసం రూపొందించబడిందన్నారు. 'సన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీలో, రోజూవారీ క్షణాల్లోకి లాలసత్వం తీసుకురావడానికి తాము గణనీయమైన పద్ధతుల కోసం తాము ఎల్లప్పుడూ అన్వేషిస్తుంటాం అని,

ఈ కాంపైన్ తో షారుఖ్ ఖాన్ ఈ అందమైన రుచికరమైన కథకు ఉదాహరణగా భాగస్వామిగా ఉండటం ఎంతో ఉపయుక్తమన్నారు. డార్క్ ఫాంటసీతో పని చేయడం అంటే ఆ ట్రీట్ లో లీనమవడం అని ఎఫ్సీబీ ఉల్కా నేషనల్ క్రియేటివ్ డైరెక్టర్ సుచిత్ర గహ్లోట్ తెలిపారు.

## రాహుల్ గాంధీని అరెస్టు చేయడం దారుణం

**రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి**

**ఏఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**

మహేశ్వరం, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి) రాహుల్ గాంధీని అరెస్టు చేయడం దారుణం అని ఏఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు.ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.ఈ అరెస్టులను చూస్తే బీజేపీ ప్రభుత్వానికి భయం పట్టుకున్నట్లుగా అనిపిస్తోందని అన్నారు.రాహుల్ గాంధీ వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రశ్నలా?.. సమాధానం దొరకకుండా చేసిన కుట్రలా? అని అన్నారు.ఓటు దొంగలకు బీజేపీ అవకాశం ఇస్తుంటే, ఈసీ దానికి మద్దతు ఇస్తోందని అన్నారు.ఎన్నికల సంఘం సమాధానం చెప్పకుండా ప్రశ్నలు వేస్తుంటే ప్రజాస్వామం ప్రమాదంలో పాడినట్లే అని రాఘవేందర్ రెడ్డి అన్నారు.



## స్వయం క్రమశిక్షణ సమయ పాలన విజయానికి మార్గాలు

**నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల అధినేత నల్ల మల్లా రెడ్డి**




ఘట్ కేసర్, ఆగస్ట్ 13(ప్రజా జ్యోతి ) పట్టు దళతో లక్షా త్మకంగా కృషి చేస్తేభవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల అధినేత నల్ల మల్లా రెడ్డి పేర్కొన్నారు, బుధవారం రోజున దివ్య నగర్ లోని నల్ల మల్లా రెడ్డి ఇంజనీరింగ్ కళాషాలలో బి. టెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల అవగాహన సదస్సు కు ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు,బి టెక్ విద్యార్థులకు ముఖ్య మైన సందేశాలనిచ్చా రు,దేశ పరిస్థితులు, ప్రజలు, సమాజం, విది విధానాలు అవసరాలను తెల్సుకొని, వాటిని మెరుగు పర్చే విధంగా విద్యార్థులు వారి ఇంజనీరింగ్ విద్యను ఉపయోగించాలని,ముఖ్యంగా టెక్నాలజీ మార్పులను, నిరంతరం పరిశీలిస్తూ తమను తాను మలుచుకోవాలన్నారు, మార్పుల కోసం కాకుండా విషయ పరిజ్ఞానం కమ్యూనికేషన్ సిల్స్ పెంపొందించుకోవాలన్నారు,ఎంచుకున్న సబ్జెక్టు ను ఇష్టం తో చదివితే మార్కులు, ఉద్యోగం వాతాంటత అవే వస్తాయని, ఉద్యోగాలను ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలన్నారు ,విద్యార్థులు ఎదగాలంటే తల్లి దండ్రుల పాత్ర కీలకమని, వారి పట్ల అత్యంత జాగ్రత్త లు వహించాలన్నారు, నల్ల మల్లారెడ్డి కళాశాల చైర్మెన్ సంధ్యవతి కేతిరెడ్డి విద్యార్థులను, వారి తల్లి దండ్రులను అభినందించారు,విద్యార్థుల అభ్యున్నతికి నిర్వీర్యమంగా కృషి చేస్తున్నామన్నారు, కళాశాల ట్రెజ రర్ డా,స్నేహ నల్ల మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లి దండ్రుల పట్ల సమాజం పట్ల భాధ్యత గా ఉండాలన్నారు,కళాశాల ప్రిన్సిపాల్ డా, ఎం ఎన్ వి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లి దండ్రులు తరచు వారి పిల్లలతో మాట్లాడాలని దీంతో విద్యార్థులు జాగ్రత్త గా ఉంటారన్నారు,బి టెక్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా వారి తల్లి దండ్రుల తో పాటు వివిధ శాఖాది పతులు అద్యాపాకులు పాల్గొనగా వైస్ ప్రిన్సిపాల్ రాజ శేఖర్ వందన సమర్పణ చేశారు,

## రవికుమార్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



కూకట్ పల్లి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) : శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో నివాసముండే రవికుమార్, లక్ష్మి దంపతుల 33 వ సంవత్సర వివాహ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ జనంపల్లి పురంధర్ రెడ్డి ఈ వివాహ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మిత్రుడు రవికుమార్, లక్ష్మి దంపతులకు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ నిండా నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ రవికుమార్ దంపతులకు అధ్యక్షులు పురందరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాజు, జి ప్రసాద్, తాండవ కృష్ణ, హనుమంతు చౌదరి, కుమార్ నాగేశ్వరరావు, సూర్యనారాయణ, మోహన్ రావు, లక్ష్మణ్, ప్రదీప్, రమేష్, వేణు, సురేషు తదితరులు పాల్గొన్నారు.

## ఒయాసిస్ ఫెర్టిలిటీతో కలలు సాకారం

**ఒయాసిస్ ఫెర్టిలిటీ డాక్టర్ దుర్గా జీ రావు**




**సోమాజిగూడ,ఆగస్టు13(ప్రజాజ్యోతి) :**
'ఐ వాల్యూ ఫ్యామిలీ ఫర్ ఇండియాస్ వైబ్రెంట్ ఫ్యూచర్'లో భాగంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ భారతదేశంలోని అన్ని కేంద్రాల్లో ది వీల్ ఆఫ్ హోప్ యాక్టివిటీ ద్వారా ఆశను కలిగించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ యాక్టివిటీ దంపతులకు మాతృత్వంపై ఆశలను మరింత దగ్గర చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 600కు పైగా జంటలు పాల్గొని లబ్ధి పొందాయన్నారు. అన్ని కేంద్రాల్లో సర్ ప్రైజ్ లతో కూడిన స్పిన్ వీల్ ను ఏర్పాటు చేసి కేంద్రాలకి వచ్చే జంటలను 'ది వీల్ ఆఫ్ హోప్ ' స్పిన్ అండ్ విన్ క్యాంపెయిన్ లో పాల్గొనేలా ప్రోత్సహించారు. వీల్ ఆఫ్ హోప్ గురించి ఒయాసిస్ ఫెర్టిలిటీ డాక్టర్ దుర్గా జీ రావు మాట్లాడుతూ.. మాతృత్వపు కలలకు మద్దతు ఇవ్వడానికి మరియు భారతదేశం కోసం మంచి కొత్త తరాన్ని నిర్మించడానికి ఈ ప్రయత్నం మా చిన్న చర్యలు వంటివి. ఈ ప్రయత్నం సహానుభూతి, శ్రేష్ఠత మరియు సాధికారత యొక్క మా ప్రధాన విలువలను చూపిస్తుందన్నారు. మాతృత్వ ప్రయాణాన్ని ప్రారంభించాలనుకునే ప్రతి మహిళకు కాంప్లిమెంటరీ ఐవిఎఫ్ సైకిళ్లలో రూ.10,000 నుండి రూ .1,00,000 వరకు ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తుందన్నారు. ఈ ప్రయత్నం ద్వారా, ఒయాసిస్ ఫెర్టిలిటీ నమ్మకమైన, సైన్స్ ఆధారిత సంతానోత్పత్తి భాగస్వామిగా తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది, ప్రేమతో కూడిన సంరక్షణను అధునాతన వైద్య నైపుణ్యంతో కలుపుతుంది, తల్లిదండ్రులు కావాలనుకునే ప్రతి ఒక్కరి మాతృత్వ ప్రయాణంలో మద్దతు, సాధికారత మరియు ఆశాజనకంగా ఉండేలా చేస్తుందన్నారు.

## నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్‌లో డ్రాయింగ్ పోటీలు

**-స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇండస్ఇండ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**విజేతలకు ప్రిన్సిపాల్ ఆవుల పద్మతో కలిసి బహుమతులు, ట్రోఫీలను అందజేసిన బ్యాంక్ అధికారులు**



**హైదరాబాద్, ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి) :**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇండస్ఇండ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్‌లో డ్రాయింగ్ పోటీలని నిర్వహించింది. పోటీల్లో గెలిచిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆవుల పద్మతో కలిసి బ్యాంక్ అధికారులు బహుమతులు, ట్రోఫీలను అందజేశారు. ఈ డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ చిహ్నాలు, దేశ చరిత్ర మరియు విలువల ప్రాముఖ్యతను హైలైట్ చేసే వివిధ కార్యకలాపాలు, పాఠాల ద్వారా పిల్లలలో దేశభక్తిని పెంపొందించవచ్చని కేర్ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఇండ్ల వద్ద ఎవరు ఉండకూడదు

**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి**

**నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి**

**నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి, మంచిరేవులలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు**



**రాజేంద్రనగర్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**
శిథిలావస్థలో ఉన్న ఇండ్ల వద్ద ఎవరు ఉండకూడదని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి, మంచిరేవులలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను మున్సిపల్ అధికారులు బుధవారం జెసిపిలతో కూల్చివేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలు అనే పద్యంలో పాడుబడ్డ ఇండ్లలో ఎవరు ఉండకూడదని, చుట్టుపక్కల కూడా ఉండకూడదన్నారు. భారీ వర్షాలకు పాడుబడ్డ ఇండ్లను పూర్తిగా నానిపోయి కూలీ ప్రమాదం ఉందని అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పాడుబడ్డ ఇండ్లను ఇంటి యజమానులే కూల్చి వేసుకోవాలని, లేకుంటే మున్సిపల్ అధికారులు కూల్చి వేయడం జరుగుతుందన్నారు. రాగల రెండు రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో నార్సింగి మున్సిపాలిటీలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప రోడ్లపైకి రాకూడదు అన్నారు. వాహనాల మీద వెళ్లే వాహనదారులు ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని చెట్ల కింద వాహనాలను నిలపకూడదన్నారు. విద్యుత్ స్తంభాలు తీగలు ఇతర విద్యుత్ పరికరాలకు ప్రజల దూరంగా ఉండాలని సూచించారు. చెరువులు కుంటలు వాగుల వద్దకు వెళ్ళొద్దని హెచ్చరించారు ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో ఎవరికైనా ఇబ్బంది ఉంటే మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన టోల్ ఫ్రీ నెంబర్ 9121531904 నెంబర్ ను సంపాదించాలని అన్నారు.






## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బిజెపి సంఘటన మంత్రి చంద్రశేఖర్ అందెల శ్రీరాములు






**మహేశ్వరం, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి)** 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించినటువంటి హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బిజెపి సంఘటన మంత్రి చంద్రశేఖర్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు త్రివర్ణ పతాకాలతో భారత్ మాతాకీ జై నినాదాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో ఉత్సాహంగా తమ దేశ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సీఈఓ మల్కా యశస్వి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్ష సూచన.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తూముకుంట మున్సిపాల్ కమిషనర్ ఎమ్.ఎన్. జ్యోతి**



**శామీర్ పేట్, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి)**
రానున్న 72 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని తూముకుంట మున్సిపాలిటీ కమిషనర్ ఎమ్. ఎన్. జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శామీర్ పేట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాదగిరి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి, పోలీస్ అధికారులు, విద్యుత్, వైద్య అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న 3 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి వర్షాల సమయంలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ఉండే గ్రామాలు, కాలనీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై సమీక్షాలో అధికారులు మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎం ఎన్ ఆర్ జ్యోతి మాట్లాడుతూ భారీ వర్షాలు ఉన్నందున గత వారం రోజుల నుండి పురపాల సంఘ కార్యాలయంలో ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, పురపాలక సంఘ ప్రజలు ఏ సహాయం కావాలన్న ప్రత్యేక కంట్రోల్ రూం నెంబర్ 9154215668కి సంప్రదించగలరని, లేదా వాట్సాప్ ద్వారా నైనా ఫిర్యాదు చేయవచ్చని ఆమె తెలిపారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం**

**బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలార్దేవుపల్లిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పాల్గొన్న బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**



రాజేంద్రనగర్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్ ఆధ్వర్యంలో బాబుల్ రెడ్డి నగర్ లో నిర్వహించిన 15%ష్ట్ర% ఆగస్టు వేడుకలలో భాగంగా బొడ్రాయి దగ్గర నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్యాతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ



నాయకులతో కలిసి బస్తీ వాసులకు జాతీయ జెండా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలలో జాతీయ భవన పెంపొందించే లక్ష్యం తోటి భావి భారత పౌరులకు ప్రతి ఇంటి మీద పంద్రాగస్టు రోజు జెండా ఎగరాయాలని అన్నారు. భావి భారత పౌరులు అయినటువంటి చిన్నారులను ఎడ్యుకేట్ చేసే విధంగా యొక్క తిరంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 13 నుంచి 15 ఆగస్టు వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ను ఎగరవేయాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలందరికీ పిలుపు నివ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బొమ్మ రాజు నర్సింహా, వెంకటరమణ, రమేష్ రెడ్డి, రావుల భాస్కర్, మురళీధర్ రెడ్డి సంతోష్ గౌడ్, బుచ్చి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్, మన్మోహన్ రెడ్డి, పృథ్వి ముదిరాజ్,మజర్, రామారావు, ఆడికే శివ,ప్రభుదాస్,శేఖర్, షాకీల్, కిరణ్,మల్లేష్, శంకర్,సుభాష్, సదానంద్, యాదగిరి, చెన్నమ్మ, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## సాయి అనిల్ కుటుంబాన్ని పరామర్శించిన అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ లోని లక్ష్మీ దుర్గ కాలనీ వాస్తవ్యులు పుల్లప్ప కుమారుడు సాయి అనిల్ కుమార్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఉదయం సాయి అనిల్ నివాసానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు. జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, రాష్ట్ర బీసీ మోర్చా నాయకులు మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గౌరమాదేవి శ్రీనివాస్, బంగారు అనిత, ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు లోకం సందీప్ కుంటి భాస్కర్, తీగల సురేందర్ రెడ్డి, దేశపాక జగన్, ఉపాధ్యక్షులు సైదులు, ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, రాజ్ కుమార్, బీజేవైఎం నాయకులు రాహుల్, భువనచందర్ పాల్గొన్నారు.

## ఆగస్ట్ 22, 23న హైటెక్స్ లో 8వ ఎడిషన్ స్పోర్ట్స్ ఎక్స్పో

ఖైరతాబాద్,ఆగస్టు13(ప్రజాజ్యోతి) :

స్పోర్ట్స్ ఎక్స్పో ఇండియా 2025 8వ ఎడిషన్ ఆగస్ట్ 22 మరియు 23 తేదీలలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరగనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా ముఖంగా జారీ చేసిన ప్రకటన ద్వారా వారు మట్లాడారు. బిజినెస్ హెడ్ టీ.జి. శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడలు, ఫిట్నెస్, వెల్నెస్, న్యూట్రిషన్ రంగాల్లో దేశంలోని ప్రముఖ బిజినెస్ టూ కస్టమర్స్ ఎక్స్పోలో ఈసారి ఈ-స్పోర్ట్స్ ఎక్స్ ప్రత్యేక పావిలియన్ను ప్రారంభించనున్నారన్నారు. ఈ ఎక్స్పోలో 60 ఎగ్జిబిటర్లు పాల్గొననున్నారు. మొదటి రోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మరియు రెండవ రోజు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు ఉచిత ప్రవేశం ఉంటుందన్నారు. రెండు రోజుల్లో కలిపి 35,000 నుండి 40,000 వరకు సందర్శకులు రానున్నారు. అన్ని వయసుల వారికి అనువైన ఆరు ప్రధాన ఆక్టివిటీలు ఉంటాయన్నారు. ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్ రేసులు హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ 5%ఖ% మరియు 10%ఖ% పరుగులను నిర్వహిస్తుందని తెలిపారు. పెడల్ పల్స్ అనే ఫ్యామిలీ సైక్లింగ్ ఈవెంట్ ఆగస్ట్ 23న సాయంత్రం 4 గంటలకు జరగనుంది. ఇది 1.5 కి.మీ, 3 కి.మీ, మరియు 6 కి.మీ కేటగిరీలలో నిర్వహించబడుతుంది అని తెలియచేసారు. పికిల్బాల్ టోర్నమెంట్ టెన్నిస్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ల మేళవింపు. హైదరాబాద్లో ఇప్పటికే 300కి పైగా పికిల్బాల్ కోర్టులు ఉన్నాయి. ఈ క్రీడ ప్రపంచవ్యాప్తంగా 500 శాతం వృద్ధి సాధిస్తోంది అని తెలిపారు. ఎక్స్పోలో కేలిస్తెనిక్స్ డెమోన్స్ట్రేషన్స్, ఎంఎంఏ మరియు బాక్సింగ్ ప్రదర్శనలు, హైడ్రాక్స్ ఫిట్నెస్ ఛాలెంజ్ వంటి పలు ఆకర్షణీయమైన ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో టీ.జి. శ్రీకాంత్, బిజినెస్ హెడ్, హైటెక్స్ బిజినెస్ సెంటర్, ఎన్. నరసింహా రెడ్డి, రీజినల్ బిజినెస్ హెడ్, బిగ్ బాస్కెట్, రాజేష్ వెచ్చ, రేస్ డైరెక్టర్, ఎన్ ఎం డి సి హైదరాబాద్ మారథాన్, ఆర్యన్ రెడ్డి, కో ఫౌండర్, నీయో అథ్లోస్, స్వాతి వాసిరెడ్డి, డైరెక్టర్ అండ్ ఫౌండర్, గిగిల్ మగ్,డా. సౌరభ్ సురేఖా, ఫౌండర్ అండ్ సీఈఓ, సెలబ్రేషన్ మేకర్స్, వంశీ కృష్ణ వి, మెంటర్, తెలుగు ఈ -స్పోర్ట్స్ కమ్యూనిటీ, దేవాకి నాగ విక్రమ్, కమ్యూనిటీ ప్రతినిధి తదితరులు

## పిల్లలకు వ్యాధి నివారణ టీకాలను సకాలంలో అందించాలి

**డాక్టర్ పి మదన్ మోహన్(ఎండి-డియాట్రిక్స్)**

సోమాజిగూడ,ఆగస్టు13(ప్రజాజ్యోతి) :

టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలలో నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్ను సకాలంలో అందించాలని వైద్య నిపుణులు డాక్టర్ పి మదన్ మోహన్(ఎండి-డియాట్రిక్స్) సూచిస్తున్నారు.



బాల్యంలో అందించే టీకాలు ముందస్తు రక్షణకు పునాది వేసినప్పటికీ, ఆ రోగనిరోధక శక్తి కాలక్రమేణా బలహీనపడుతుంది. అందుకే పిల్లలకు నాలుగు మరియు ఆరు సంవత్సరాల మధ్య ఆ రక్షణ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 6, 10 మరియు 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా 6 మరియు 14 వారాలలో పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, నాలుగు సంవత్సరాల వయస్సులో యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలు పాఠశాల పరిసరాలలో ఎక్కువ మంది పిల్లలను కలవటం ప్రారంభించినప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. పిల్లల ఆరోగ్యాన్ని ప్రణాళిక చేయడం అనేది మొదటి కొన్ని సంవత్సరాలకు మించి ఉంటుంది. 4 నుండి 6 సంవత్సరాల వయసులో బూస్టర్ అనేది పాఠశాల విద్య ప్రారంభ దశలో చేయటం ద్వారా శాశ్వత రక్షణను అందించే ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. పోషకాహారం, అభ్యాసం మరియు భావోద్వేగ సంసిద్ధతతో పాటు తమ చెక్ లిస్ట్లో తల్లిదండ్రులు చేర్చవలసిన కీలక అంశం ఇది అని అన్నారు. పాఠశాల ప్రవేశ వయస్సులో బూస్టర్ మోతాదులు అందించబడినప్పుడు, మనం మరింత బలమైన, మరింత స్థిరమైన ప్రజారోగ్య వ్యవస్థను సృష్టించగలం. ఇది వ్యాధుల వ్యాప్తిని , చికిత్స భారాన్ని తగ్గిస్తుంది. భారతదేశం చాలా కష్టపడి నిర్మించిన నివారణ సంస్కృతిని బలోపేతం చేస్తుంది" అని అన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**తూముకుంట మున్సిపాల్ కమిషనర్ ఎమ్. ఎన్. జ్యోతి**



**శామీర్ పేట్, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి)** విద్యార్థులు, ప్రజలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు ఆకర్షితులై బంగారు భవిష్యత్తును కోల్పోవద్దని తూముకుంట మున్సిపాలిటీ కమిషనర్ ఎమ్. ఎన్. జ్యోతి అన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' 5వ వార్షికోత్సవంలో భాగంగా యాంటీ డ్రగ్స్ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు. బాల బాలికలు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్ తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని, ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే డ్రగ్స్ హెల్ప్ లైన్ (14446) ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఆమె కోరారు. డ్రగ్స్ తీసుకోవడం వలన భవిష్యత్తులో తలెత్తే సమస్యలను వివరించారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అందరు భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ

**మహేశ్వరంలో ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేష్**



**మహేశ్వరం, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వ నషా ముక్తి భారత్ అభియాన్ పిలుపు మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలోని ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ అధ్యక్షతన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం యాంటీ డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చెయించడం జరిగింది. ఈ సందర్భంగా సంగి రమేశ్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. మన దేశంలో మాదకద్రవ్య నివారణచర్యలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల చేత డ్రగ్స్ నివారణ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ తాము అనుకొకుండ డ్రగ్స్ గుర్తించినచో సంబంధిత అధికారులకు సమాచారం అంది మన దేశంలో మాదకద్రవ్య సమస్య నివారణ కోసం మనమందరం కృషి చేయాలని సమాజంలో అందరూఇలాంటి సమస్యలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మాదకద్రవ్య సమస్య విముక్తి కోసం

విద్యార్థులు అందరూ కృషి చేయాలని ఇది తమ వంతు కర్తవ్యం అని విద్యార్థులకు సందేశాన్ని అందించారు.ఎన్ ఎస్ ఎస్, పి ఓ, ఏడిసి ఇంచార్జి డాక్టర్ జాహెదా బేగం ఆధ్వర్యంలో విద్యార్థులు అద్యాపకులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు అద్యాపకులు అందరూ కలిసి ప్రతిజ్ఞ, నినాదాలు చేస్తూ విజయవంతంగా ప్రజల్లో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాసుద్దీన్ ఫారూఖి , అకాడమిక్ కొఆర్డినేటర్ శ్రీదేవి, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ గోపాల్,చిన్నోజి, రవళిక, కుమార్,సన్నీ పాల్గొన్నారు.

## నాగారం ప్రైమరీ స్కూల్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన

# మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







**మహేశ్వరం, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండలం పరిధిలోని నాగారం గ్రామంలో ప్రైమరీ స్కూల్ ని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.నాగారం ప్రైమరీ స్కూల్లో ఫర్నిచర్ ఉండగా వాటిని ఉపయోగించకుండా పక్కనపెట్టి విద్యార్థులను నేల పై కూర్చోబెట్టడాన్ని గమనించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి స్కూల్ ప్రిన్సిపల్ గారిపై మండిపడ్డారు.స్కూల్ ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండడంతో సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే త్వరిత గతిన ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బండారు లింగం లావణ్య ఆదేశించారు. ఈ సందర్బంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించామన్నారు.ఈ కార్యక్రమం లో మంచే పాండు యాదవ్,వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి శ్రీనివాస్, నవీన్, జాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగం, డైరెక్టర్ ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ రవీందర్, మాజీ ఉప సర్పంచ్ లతీఫ్ ఖాన్, రాజు, రాఘవేందర్ రెడ్డి, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం మొయినాబాద్ పరిసరాల ప్రాంతాలు రెడ్ అలర్ట్

**పాత ఉన్న ఇళ్లల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**



**మొయినాబాద్ :ఆగస్టు 13 (ప్రజా జ్యోతి )** రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆదేశాల మేరకు మొయినాబాద్ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలకు తెలియచేయునది ఏమనగా వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసినందున రేపు, ఎల్లుండి రంగా రెడ్డీ జిల్లాలో అత్యంత భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.ఇందుమూలంగా మొయినాబాద్ మండల పరిధిలో ఉన్న గ్రామాల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.పురాతన ఇళ్లల్లో, పాత గోడలు ఉన్న ఇళ్లల్లో నివసించే ప్రజలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఏదైనా అత్యవసర పరిస్థితి ఉన్నా, సహాయం కావాల్సి వచ్చినా సమీప తహసీల్దార్ కార్యాలయం లోని కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేయగలరు,

## ఘనంగా డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 13(ప్రజా జ్యోతి):** డిసిఎంఎస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వగృహానికి బి ఆర్ ఎస్ నాయకులు చేరుకుని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, మాధవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, బ్యాగరి నర్సింలు, కసిరే వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింలు, మహేందర్, రాజు, శంకరయ్య, ఎల్లన్న, కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, రాజు, రాఘవేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య**



**చేవెళ్ల ఆగస్టు 14(ప్రజా జ్యోతి):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేవెళ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసినందుకు రేపు ఎల్లుండి రంగారెడ్డి జిల్లాలో అత్యంత భారీ నుంచి అతి బారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది అన్నారు. కావున చేవెళ్ల మండల పరిధిలోని ఉన్న గ్రామాల రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతేనే బయటికి రావాలని కరెంటు స్తంభాలకు పారుతున్న వాగులను దాటోదని సూచించారు. పాతబడిన ఇళ్లల్లో ఎవరైనా ఉంటే వేరే ఇళ్లకు వెళ్లాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే చేవెళ్లలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సంప్రదించాలని సూచించారు.

# మాదక ద్రవ్యాల ఉచ్చులో పడొద్దు

### ఎక్సైజ్ ఎస్సైలు ఖాజా మొయినుద్దీన్,వెంకటేశ్వర రెడ్డి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం




**చేవెళ్ల ఆగష్టు 13(ప్రజా జ్యోతి):** యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చేవెళ్ల ఎక్సైజ్ ఎస్ఐలు ఖజా మొయినుద్దీన్, వెంకటేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, సిబ్బందికి మాదకద్రవ్యాల మానసిక స్థితి మానవ శరీరంపై, సమాజంపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎక్సైజ్ ఎస్ఐలు ఖాజా మొయినుద్దిన్, వెంకటేశ్వర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాలు యువత ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతయని తెలిపారు. ఆరోగ్యంతో పాటు అయిన వాళ్లకు దూరం చేస్తూ కుటుంబ ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసి చట్టపరమైన చిక్కులు పడేస్తుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని మనిషి ఆరోగ్యంపై కలిగించే హాని సమాజం పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాధక ద్రవ్య నిర్మూలనకు యువతరం సమాజం, విద్యాసంస్థలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు మార్గాన్ని విడిచి కుటుంబం సమాజం గర్వించేలా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు.ఎన్‌డీపీ ఎస్ యాక్ట్-1985పై అవగాహన కల్పించారు. ఆంటీ డ్రగ్స్ పై ప్రజా ప్రతినిధులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి కట్టుగా పనిచ్చేయాలన్నారు. విద్యార్థుల చేత ఆంటీ డ్రగ్స్ పై ప్రతిజ్ఞ చేయించారు. కళాశాలలో అవగాహన కార్యమాల ప్రోత్సహిస్తు విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేస్తున్న ప్రిన్సిపాల్ డా. కాంచనలతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




# బాట వేసే విద్యార్థుల బాధ తీర్చే







### హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### బిఆర్ఎస్ నాయకుడు విగ్నేష్ గౌడ్

**చేవెళ్ల ఆగష్టు 13(ప్రజా జ్యోతి):** వర్షం పడ్డప్పుడల్లా నీట మునుగుతున్న చేవెళ్ల ఎస్ సి బాలుర సంక్షేమ వసతి గృహం కు విద్యార్థులు వెళ్లడానికి నరకయాతన పడుతున్నారు. విషయాన్ని గమనించిన బిఆర్ఎస్ యువ నాయకుడు విగ్నేష్ గౌడ్ దాతృత్వం చాటారు. బుధవారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు దృష్టిలో ఉంచుకొని ఎలాగైనా విద్యార్థుల కష్టాలు తీర్చాలని సొంత ఖర్చుతో హాస్టల్ ప్రాంగణం గ్రౌండ్ లో మట్టి వేయించి చదును చేశారు. దీంతో విద్యార్థుల సమస్య దాదాపుగా తీరింది. అయితే విగ్నేష్ గౌడ్ చేసిన ఈ పనికి హాస్టల్ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆయనతో కాసేపు ముచ్చటించి సమస్యలను చెప్పుకున్నారు. నాయకుడు విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ... హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న తమ వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. పురాతన హాస్టల్ భవనం శిధిలావస్థకు చేరిందని ప్రభుత్వ పెద్దలు దృష్టి సాధించి నూతన భవన నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు.

## జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలి

### బిఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ భవన్ లో జరిగినటువంటి పత్రిక విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని బీఆర్ ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని దుయ్యబట్టారు 6 గ్యారెంటీ లని పేరు చెబుతూ కాలం గడు పుతున్నారని కాంగ్రెస్ పాలన మాటల గారడీతో కాలం గడుపు‌తున్నారని ఈ సందర్భంగా అన్నారు ఏ హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచారో అవి అమలు చేయకపోవడంతో రానున్న స్థానిక ఎన్నికలలో మీ పతనం ఖాయమని అన్నారు నిరుద్యోగులకు ఏదైతే ఉద్యోగ హామీలు ఇచ్చారో అవి వెంటనే నెరవేర్చాలని అన్నారు అధికారంలోకి వచ్చాక రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మీరు ఎలాంటి హామీ నెరవేర్చలేదని అన్నారు ఈ స్థానిక ఎన్నికల్లో రానున్న ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని వచ్చాక ఉద్యోగ అవకాశాలు మా ప్రభుత్వంలోని కల్పిస్తామని ఈ సందర్భంగా అన్నారు

## మేకలను అపహరించిన గుర్తు తెలియని వ్యక్తులు

### పీఎస్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు బషీర్

**యాచారం, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 12 మేకలు దొడ్లో నుంచి మాయమైన సంఘటన చోటు చేసుకుంది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు చింతపట్ల గ్రామానికి చెందిన మొహమ్మద్ బషీర్ (42) కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే బషీర్ వద్ద మొత్తం 11 మేకలు ఉండగా వీటిలో 9 ఆడ మేకలు, రెండు మగ మేకలు ఉన్నాయి. మేత మేసిన అనంతరం రోజు మాదిరిగా ఈ నెల 12న సాయంత్రం 6 గంటలకి దొడ్లో ఉంచి తాళం వేసి వెళ్ళాడు. బుధవారం రోజు మాదిరిగానే ఉదయం 5 గంటలకు లేచి చూడగా దొడ్లో మేకలు కనిపించలేదన్నారు. పరిసరాల్లోనూ, సమీప ప్రదేశాల్లోనూ ఎంత వెతికిన మేకల ఆచూకీ తెలియకపోవడంతో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో మేకలను అపహరించకపోయినట్లు బషీర్ అనుమానం వ్యక్తం చేస్తున్నాడని పోలీసులు వెల్లడించారు. బాధితుడు బషీర్ ఇచ్చిన ఫిర్యాదును నమోదు.చేసుకొని. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

## ఫిజియోథెరపీ యూనిట్లు ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురంలోని ఏరియా ఆసుపత్రిలో ఫిజియోథెరపీ యూనిట్లను జి జి హెచ్ మహేశ్వరం సూపరింటెంట్ డాక్టర్ బి నాగేందర్ ప్రారంభించడం జరిగింది ,స్ట్రోక్, పోస్ట్ సర్జరీ, దీర్ఘకాలిక కీళ్ల నొప్పులను పునరుద్ధరించడంలో ఫిజియోథెరపీ యూనిట్ చాలా ఉపయోగపడుతుంది అని డాక్టర్ నగేందర్ అన్నారు,ప్రారంభ రికవరీ కోసం ఈ సేవలను ఉపయోగించుకోవాలని మేము అందరినీ అభ్యర్థిస్తున్నాము,ఈ కార్యక్రమానికి వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ఏ హెచ్ సూపరింటెంట్ డాక్టర్ కృష్ణ పీడియాట్రిక్ డాక్టర్ అనిత గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి అనిత ఉమా శంకర్ డాక్టర్ సురేంద్రబాబు పాల్గొనడం జరిగింది